జగనన్న ఆరోగ్య సురక్ష
ప్రివెంటివ్ హెల్త్ కేర్‌లో నూతన అధ్యాయం
రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజులపాటు నిర్వహించే "జగనన్న ఆరోగ్య సురక్ష" క్యాంపులను 29 సెప్టెంబర్, 2023న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, తాడేపల్లి నుండి లాంఛనంగా ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

జగనన్న ఆరోగ్య సురక్ష
ప్రివెంటివ్ హెల్త్ కేర్‌లో నూతన అధ్యాయం
45 రోజుల వ్యవధిలో 5,000 మందికి పైగా డాక్టర్లతో 1.67 కోట్ల కుటుంబాలను కవర్ చేస్తూ, 14 రకాల డయాగ్నస్టిక్ కిట్స్, 172 రకాల మందులతో 10,574 ఉచిత ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించనున్న జగనన్న ప్రభుత్వం..

epaper.vaartha.com WWW.VAARTHA.COM కడప fb.com/vaartha

PUBLISHED FROM KADAPA, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 241, పేజీలు : 8+4 వెల : 6.50

రాష్ట్రంలోని ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని జల్లెడ పట్టి ప్రతి ఇంటి గడపవద్దనే ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, ఒక్క రూపాయి కూడా భారం లేకుండా నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా..

# జగనన్న ఆరోగ్య సురక్ష

1. ఉచితంగా వైద్య పరీక్షలు
2. ఉచితంగా స్పెషలిస్ట్ వైద్య సేవలు
3. ఉచితంగా మందులు
4. ఉచితంగా కంటి పరీక్షలు, కళ్లద్దాలు
5. డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరాపై అవగాహన-అవసరమైన వారికి అనుసంధానం

## ప్రివెంటివ్ హెల్త్ కేర్‌లో నూతన అధ్యాయం

రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజులపాటు నిర్వహించే "జగనన్న ఆరోగ్య సురక్ష" క్యాంపులను 29 సెప్టెంబర్, 2023న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, తాడేపల్లి నుండి లాంఛనంగా ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి.. .. 45 రోజుల వ్యవధిలో 5,000 మందికి పైగా డాక్టర్లతో 1.67 కోట్ల కుటుంబాలను కవర్ చేస్తూ, 14 రకాల డయాగ్నస్టిక్ కిట్స్, 172 రకాల మందులతో 10,574 ఉచిత ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించనున్న జగనన్న ప్రభుత్వం..

దేశంలో ఎక్కడా లేని విధంగా.. ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం.. ఉచితంగా వైద్య పరీక్షలు - హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు - మందులు - ఉచితంగా కళ్లద్దాలు, హెల్త్ ప్రొఫైల్ మ్యాపింగ్‌తో పాటు "డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ", "ఆరోగ్య ఆసరా" పై అవగాహన, అవసరమైతే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు పంపడం లాంటి జాగ్రత్తలతో పాటు వారు పూర్తి ఆరోగ్యవంతులయ్యేంతవరకు వారిని చేయి పట్టుకుని నడిపించే వినూత్న కార్యక్రమం "జగనన్న ఆరోగ్య సురక్ష."



సెప్టెంబర్ 15 నుండి ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తూ, ఇప్పటికే ప్రాథమిక పరీక్షలతో ఆరోగ్య సమస్యలను గుర్తిస్తున్న జగనన్న ప్రభుత్వం.. నేటి నుండి నవంబర్ 15 వరకు 10,032 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్, 542 అర్బన్ హెల్త్ క్లినిక్స్ వారీగా షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాల ఏర్పాటు..

రాష్ట్రంలోని ప్రజల అన్నిరకాల ఆరోగ్య సమస్యలను గుర్తించి తగు వైద్యం అందించడంతో పాటు, గర్భిణులు, బాలింతలు, రక్తహీనత బాధితులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ మందులు, ఫుడ్ సప్లిమెంట్స్ కూడా ఉచితంగా అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

సెప్టెంబర్ 15న ప్రారంభమైన "జగనన్న ఆరోగ్య సురక్ష"లో భాగంగా ఇప్పటికే 57,68,505 కుటుంబాలను సందర్శించి 2,28,99,516 వైద్య పరీక్షలు నిర్వహించిన జగనన్న ప్రభుత్వం..

## ఐదు దశల్లో "జగనన్న ఆరోగ్య సురక్ష"

### మొదటి దశ
### గృహ సందర్శన..

సెప్టెంబర్ 15 నుండి షెడ్యూల్ ప్రకారం ఇంటింటికీ వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులతో కూడిన టీమ్..

సెప్టెంబర్ 15 నుంచి షెడ్యూల్ ప్రకారం మీ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంప్ ప్రారంభానికి 15 రోజుల ముందు..

### రెండవ దశ
### ఉచిత వైద్య పరీక్షలు, టోకెన్‌ల జారీ..

ఏఎన్ఎం, సీహెచ్‌వో, ఆశా వర్కర్ల ద్వారా వాలంటీర్ల సహకారంతో ప్రజలకు ఇంటివద్దే బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, యూరిన్, స్పూటమ్ (కళ్లె) పరీక్షలతో పాటు జ్వరంతో బాధపడుతున్న వారికి మలేరియా, డెంగీ లాంటి మొత్తం 7 రకాల పరీక్షలు నిర్వహించి.. ఫలితాలు ఆరోగ్య సురక్ష యాప్‌లో నమోదు తర్వాత ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పిస్తారు.. హెల్త్ క్యాంపు తేదీ, స్థలం వంటి వివరాలతో కూడిన టోకెన్‌ల జారీ..

షెడ్యూల్ ప్రకారం మీ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంపు ప్రారంభానికి 14 రోజుల ముందు నుండి..

### మూడవ దశ

జరగనున్న "జగనన్న ఆరోగ్య సురక్ష" హెల్త్ క్యాంప్ పై అవగాహన కల్పించేందుకు వాలంటీర్లు, ప్రజా ప్రతినిధుల ఇంటింటి సందర్శన..

ఆరోగ్య సమస్యలున్నవారు వైద్య శిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులతో కూడిన టీమ్ మీ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంప్ నిర్వహించే 3 రోజుల ముందు సదరు గృహాలను మరోసారి సందర్శించి హెల్త్ క్యాంపు పై అవగాహన కల్పించి తేదీ, స్థలం వివరాలు గుర్తు చేస్తారు..

షెడ్యూల్ ప్రకారం హెల్త్ క్యాంపునకు 3 రోజుల ముందుగా..

### నాల్గవ దశ
### జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం.. (హెల్త్ క్యాంప్)

10,032 విలేజ్ హెల్త్ క్లినిక్స్ పరిధిలో ఎమ్మార్వో /ఎంపీడీవోలు, 542 యుపిహెచ్‌సిల పరిధిలో మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తారు. నలుగురు సీనియర్ డాక్టర్లచే ఉచిత వైద్య పరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ.. అవసరమైన వారికి ఉచితంగా కంటి పరీక్షలు, కళ్లద్దాలు, ఈసీజీ మరియు రక్త పరీక్షలు, అవసరమైన వారికి ఫుడ్ సప్లిమెంట్స్ మ్యాపింగ్‌తో పాటు "డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ", "ఆరోగ్య ఆసరా" పై అవగాహన.. టోకెన్‌లు లేనివారు కూడా నేరుగా క్యాంపు వద్దకు వచ్చి ఉచిత వైద్యసేవలు పొందేలా ప్రత్యేక ఏర్పాట్లు..

షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 15 వరకు మీ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంపు..

### ఐదవ దశ
### నిరంతర పర్యవేక్షణ..

మెరుగైన వైద్యం కోసం హెల్త్ క్యాంపులలో డాక్టర్లు సిఫారసు చేసిన రోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో చేర్చి అవసరమైన వైద్యం అందేలా చేస్తూ, ఇప్పటికే ఆరోగ్యశ్రీ సేవలు అందుకున్న వారికి ఫాలోఅప్ సేవలు, ఉచితంగా మందులు అందించేందుకు వీలుగా గ్రామానికి చెందిన ఫ్యామిలీ డాక్టర్, వాలంటీర్లు, సీహెచ్‌ఓ, ఏఎన్ఎంలు వారికి తోడుగా నిలిచి చేయి పట్టుకుని నడిపిస్తారు..

నిరంతరం మీ చేయి పట్టుకుని తోడుగా ఉంటూ..

## ఇది ప్రాణం విలువ తెలిసిన ప్రభుత్వం..

శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు


జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాహితీ గవాక్షం / నా సాహిత్యం పై వెలుగులు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కడప fb.com/vaartha
PUBLISHED FROM KADAPA, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 241, పేజీలు : 8+4 వెల : 6.50

మేనకా గాంధీపై 100 కోట్ల పరువు నష్టం దావా
5లో
మహిళా బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

# వచ్చేది కురుక్షేత్ర సమరమే


శుక్రవారం విజయవాడలో వాహనమిత్ర మొత్తాలకు భారీ నకలు చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

## పేదలకు, వారిని వంచించిన ప్రత్యర్థుల మధ్య ఈ యుద్ధం
### 'వాహనమిత్ర' ఐదో విడత నిధుల పంపిణి
### 2,75,931 మందికి రూ.10వేల సాయం
### బటన్ నొక్కి ఖాతాల్లో జమ చేసిన సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కురుక్షేత్రం యుద్ధం జరుగనుందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. పేదలకు వంచించిన ప్రత్యర్థులకు మధ్య ఈ యుద్ధం జరుగుతోందన్నారు.యుద్ధానికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారన్నారు. గళంలేని పేదవారి గొంతుకనై వారి కష్టాలను తెలుసుకుని తాను బాధ్యతగా పని చేస్తున్నానన్నారు. విజయవాడ విద్యాపురంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ వాహనమిత్ర ఐదవ విడత నిధులను 2,75,931 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.275,93 కోట్ల ఆర్థికసాయంను సీఎం జగన్ కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేసారు.ఈ మొత్తానికి సంబంధించి కార్యక్రమంలో ఆయన భారీ నకలు చెక్కును ఆవిష్కరించారు.సొంత వాహనం కలిగి స్వయం ఉపాధి పొందుతున్న ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు, ఎండీయూ ఆపరేటర్లుకు,ఇన్సూరెన్స్,పిట్నెస్ సర్టిఫికెట్లు తదితర అవసరాలకు అండగా నిలుస్తూ ఒక్కొక్కరికి ఏటా రూ.10,000 ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోంది. ఒక్కొక్క డ్రైవరుకు ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఈ 50నెలల్లో అందించిన సాయం అక్షరాలా రూ.50,000లు అందించింది. సీఎం జగన్ మాట్లాడుతూ నా పాదయాత్రలో అందరి కష్టాలుస్వయంగా చూసానన్నారు.అక్కడి నుంచి ఈ సంక్షేమ పథకాలు అన్ని పుట్టుకు వచ్చాయన్నారు.మన ప్రభుత్వం వాయిస్ ఆఫ్ వాయిస్ లెస్‌గా అభివర్ణించారు.వచ్చే ఎన్నికల్లో దుష్టశక్తులతో మన పోరాటం జరుగుతుందన్నారు.పేదలవైపు ఉన్న ప్రభుత్వానికి,పేదలను వంచించిన ప్రత్యర్థులకు మధ్యయుద్ధం, సామాజిక న్యాయానికి, సామాజిక అన్యాయానికి మధ్య యుద్ధ ఉండబోతుందన్నారు.వచ్చే ఎన్నికల్లో 80శాతం పథకాలు ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలకు ≫2



## 'జమిలి' ఇప్పుడే కాదు..
# 2029 నుంచి!
### తేల్చి చెప్పిన 'లా' కమిషన్
### నివేదికకు మరికొంత వ్యవధి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** దేశవ్యాప్తంగా శాసన సభల పదవీకాలం కుదించడం లేదా పొడిగించడంద్వారా లోక్‌సభతోపాటే అసెంబ్లీలకు సైతం ఎన్నికలు నిర్వ హించే ప్రతిపాదనను లాకమిషన్ పరిశీలన చేస్తోంది. ప్రస్తుతం వచ్చే ఏడాదిజరిగే లోక్‌సభ ఎన్నికలతో రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించడం కష్టమని లాకమిషన్ తేల్చిచెప్పింది. 2029లో జరిగే ఎన్నికల్లో మాత్రమే జమిలి ఎన్ని కలు సాధ్యం అవుతుందని అంచనావేస్తున్నారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకోసం ప్రభుత్వం ఇప్పటికే ఒక ఉన్నతస్థాయి కమిటీపనిచేస్తోంది. జాతీయస్థాయిలోను, రాష్ట్రాలకు ప్రస్తుత ఆదేశంతో పాటు మూడోశ్రేణి జరిగే ఎన్నికలను కూడా చేర్చా లని లాకమిషన్‌ను కేంద్రం కోరుతోంది. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఉపయోగపడే విధంగా ఉమ్మడి ఓటర్ల జాబితాను నిర్ధారించేందుకు లా ప్యానెల్ ఒక యంత్రాంగాన్ని రూపొంది స్తున్నట్లు ఇపుడు ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు నిర్వహిస్తున్న దాదాపు ఒకేవిధమైన కసరత్తుకోసం వ్యయాన్ని మరియు మానవ వనరులు ఉపయోగించడాన్ని కూడా తగ్గించేందుకు వీలుగా లాకమిషన్ కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్నందున ఏకకాల ఎన్నికలపై లా కమిషన్ నివే దిక సిద్ధంగా లేదని వారంటున్నారు. 2029 నుంచి మాత్రమే అన్ని ఎన్నికలను ఒకేసారి ననిర్వహించే విధంగా వివిధ అసెంబ్లీల గడువు పెంచడం లేదా పొడిగించడం వంటివి సిఫారసు చేస్తుందని సమాచారం. అలాగే ఓటర్లు కూడా ఐదేళ్లకొకసారి మాత్రమే పోలింగ్ బూత్‌లకు వెళ్లే ప్రక్రియను అమలు చేయాలని లాకమిషన్ ప్రతిపాదిస్తోంది. ప్రజా స్వామ్య ప్రక్రియసజావుగా సాగేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నామని కమి ≫2



# లోకేష్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట
### అక్టోబరు 4 దాకా అరెస్ట్ చేయొద్దన్న హైకోర్టు
### విచారణ వచ్చే వారానికి వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఐటీ శాఖ మాజీ మంత్రికి స్కిల్‌డెవలప్‌మెంట్ కేసుతో పాటు ఫైబర్‌నెట్ కేసుల్లో ముందుస్తు బెయిల్ అంశాల్లో స్వల్ప ఊరట లభించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆయనకు బెయిల్ లభించనప్పటికి,అక్టోబరు నెల 4వ తేది వరకు విచారణ వాయిదా వేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసారు.నారా లోకేష్ తరపు న్యాయివాది ముందస్తు బెయిల్ కోసం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్దానం ముందస్తు బెయిల్ పిటిషన్ వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.ఇదే సందర్భంలో అప్పటి వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.ఇక అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎలైన్‌మెంటు స్కామ్ వ్యవహారంలో నమోదైన కేసులో ఏ14గా నారా లోకేష్ పేరును సీఐడీ చేర్చింది.ఈ కేసులోను ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఉన్నత న్యాయస్దానం విచారణ చేపట్టింది.నారా లోకేష్ ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిల్ దాఖలు చేయడం ఆశ్చర్యకరమని సీఐడీ తరపున ఏజీ శ్రీరామ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో సీఆర్‌పీసీ 41ఏ నోటీసులు ఇస్తామనిఆయన తెలిపారు.ఇందుకు సంబంధించిన నిభంధనలను పాటిస్తామని కోర్టుకు వివరించారు.సీఆర్‌పీసీ 41 నోటీసులు అంటే అరెస్ట్ ప్రస్తావన రానందున ముందస్తు బెయిల్ విచారణను ముగిసిస్తున్నట్లు న్యాయ మూర్తి తెలిపారు.అయితే ఈ కేసులో నారా లోకేష్ సీఆర్‌పీసీ 41 కచ్చితంగా తీసుకోవాలని ఆయనను హైకోర్టు ఆదేశించింది.ఈ కేసులో లోకేష్ నోటీసులు తీసుకుని విచారణలో సీఐడీకి సహకరించాలని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది.ఈ క్రమంలో ఢిల్లీలో ఉన్న నారా లోకేష్‌కు సీఆర్‌పీసీ 41 నోటీసులు ఇచ్చేందుకు సీఐడీ పోలీసులు వెళ్ళారు.అయితే లోకేష్ వారికి కన్పించకుండా తిరుగుతుండటంతో సీఐడీ ఆయన కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసింది.ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఒకప్పటి సీఎం చంద్రబాబు,మున్సిపల్ మంత్రి పొంగనూరు నారాయణలు కీలక నిందితులుగా ఉన్నారు.అదే కేసులో లోకేష్ ఏ14గా సీఐడీ చేర్చింది. ఆ మేరకు న్యాయస్దానంలో పిటిషన్ వేసింది.ఈ కేసులో సీఆర్‌పీసీ 41 నోటీసులు ఇవ్వాలని సీఐడీ భావిస్తుంది.ఒక ఏపీ హైకోర్టులో మరో రెండు కేసుల్లో లోకేష్ ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసారు.కేసులో విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.



## రేపటి నుంచి మళ్లీ 'వారాహి' యాత్ర
### కృష్ణా జిల్లాలో మొదలు

**అమరావతి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేనఅధినేతపవన్‌కల్యాణ్ 'వారాహి' విజయ యాత్రం అక్టోబర్ 1 నుంచి పునః ప్రారంభం కానుంది. కృష్ణాజిల్లా అవనిగడ్డ బహిరంగసభతో ప్రారంభంకానుంది. అక్టోబర్ 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు అవనిగడ్డలోని యక్కటి దివాకర్ వీణాదేవి ప్రభుత్వ డిగ్రీకళాశాల క్రీడా ప్రాంగణంలో బహిరంగసభ జరగనుంది. సభా నిర్వహణకు ఏర్పాట్లను జనసేన నాయకులు ప్రారంభించారు. వారాహి వాహనంపై నుంచి ప్రజలనుద్దేశించి పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రసంగిస్తారు. ఉమ్మడి ఉభయగోదావరి, విశాఖజిల్లాలో మూడు దశలుగా పూర్తయిన వారాహి విజయ ≫2

# మోత మోగిద్దాం
### చంద్రబాబుకు మద్దతుగా నేడు
### వినూత్న నిరసనకు బ్రాహ్మణి పిలుపు

**అమరావతి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును అరెస్టును ఖండిస్తూ అందుకు నిరసనగా 'మోత మోగిద్దాం' పేరిట వినూత్న నిరసన కార్యక్రమానికి చంద్రబాబు కోడలు, లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల30న చంద్రబాబుకు మద్ధతుగా రాత్రి 7 గంటల నుంచి 7.05 గంటల వరకు 5 నిముషాలపాటు తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న సైకో జగన్‌కు విన్పించేలా ఏదో ఒకరకంగా మోత మోగించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈసందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ, ఒక నియంత ముందు మొరపెట్టుకుంటే ఏమాత్రం ఫలితం ఉండదని వ్యాఖ్యానించారు. అధికారం మత్తు వదిలేలా మోత మోగించాల్సిందే అని పేర్కొన్నారు. శనివారం రాత్రి 7గంటల నుంచి 7.05 గంటలకు వరకు 5 నిముషాలపాటు 5కోట్ల ఆంధ్రులు ఒక్కసారిగా మోత మోగించాలని కోరారు. ఇంట్లోనో, ఆఫీసులోనే ఇంకెక్కడైనా ఉన్నా, బయటకు వచ్చి గంటల లేదా ప్లేటు మీద గరిటతో కొట్టండని, లేదా విజిల్ వేయాలని బ్రాహ్మణి కోరారు. రోడ్డపై వాహనంతో ఉంటే ఆ సమయంలోహారన్ మోగించాలని కోరారు. ప్రజలు ఏం చేసినా వీడియో తీసి సోషల్‌మీడియాలోషేర్ చేయాలని బ్రాహ్మణి పిలుపునిచ్చారు.

**ప్రజాశబ్దం విన్పిద్దాం: లోకేష్:** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి లోకేష్ కూడా 'మోత మోగిద్దాం'కు పిలుపునిచ్చారు అక్రమ అరెస్టు చేస్తే ప్రజాగ్రహం ఎలా ఉంటుందో అందరంచూపిద్దామని, తప్పుడు కేసులు పెడితే వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని



నిరూపిద్దామని లోకేష్ పిలుపునిచ్చారు. చంద్రబాబుకు తెలుగు ప్రజలంతా మద్దతిస్తున్నారి నిరూపించే తరుణం ఆసన్నమైందని పేర్కొన్నారు. శనివారం రాత్రి ఎవరు ఎక్కడ ఉన్నా ఉన్నచోటే మోత మోగించి ప్రజాశబ్దం వినిపిద్దామని లోకేష్ ట్వీట్ చేశారు.



## చంద్రబాబు బెయిల్ పిటిషన్
# వచ్చే 3కు వాయిదా
### వర్చువల్‌గా వాదనలు వినిపించిన సిద్ధార్థ లూథ్రా

**విజయవాడ,సెప్టెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ మళ్లీ వాయిదా పడింది. శుక్రవారం చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ నిర్వహించిన ఏపీ హైకోర్టు తదుపరి విచారణను అక్టోబరు3వ తేదికి వాయిదా వేసింది.ఈ కేసులో ఇటీవల చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ద లూథ్రా వర్చువల్‌గా హైకోర్టుకు వాదనలను విన్పించారు.ఆయన వాదనల అనంతరం సీఐడీ తరపున ఏజీ శ్రీరామ్ వాదనలు కొనసాగించారు.
ఏజీ వాదనలకు లూథ్రా కౌంటరు ≫2


శుక్రవారం విశాఖ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి-1 శ్రీనివాసరావు

# బెట్టింగ్ ముఠా అరెస్టు
### పట్టుబడిన రూ.350కోట్లు
### నిషేధిత యాప్‌తో కార్యకలాపాలు

**విశాఖ క్రైమ్-ప్రభాతవార్త:** విశాఖ పరిసర ప్రాంతాల్లో వందలాదిమంది అమాయక యువకులు బెట్టింగ్‌ఉచ్చులో చిక్కుకున్నారు. దీంతో పోలీసులు దృష్టి సారించడంతో విశాఖలో భారీ క్రికెట్ దందా బట్టబయలు అయ్యింది. సుమారు రూ.350కోట్లు క్రికెట్ బెట్టింగ్ వెలుగులోనికి వచ్చింది.ఓ బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి చిక్కాప్రణాళికతో విశాఖ వేదికగా అంతర్జాతీయ స్థాయిలో బెట్టింగ్ చేస్తున్న ముఠాలోని 12 మందిని విశాఖసైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేసారు. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి-1 శ్రీనివాసరావు వెల్లడించారు. పట్టుబడబడిన మహాదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా సభ్యులు విచారణలో కీలక విషయాలను వెల్లడించినట్టు పోలీసులు తెలిపారు. ఎర్రా సత్తిబాబు అనే యువకుడు బెట్టింగులో రూ.8లక్షలు పోగొట్టుకున్నాడని, అతడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్టు ≫2

## అరెస్టు వారంటు లేని లోకేష్
# తప్పించుకు తిరగడమా?



### లక్షమంది గోబెల్స్ కలిస్తే ఒక చంద్రబాబు
### కమ్యూనిస్టులు అమ్ముడు పోయారు: సజ్జల

**విజయవాడ,సెప్టెంబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** లక్షమంది గోబెల్స్ కలిస్తే ఒక చంద్రబాబు అని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. గోబెల్స్ బతికుంటే బాబుకు సాష్టాంగ నమస్కారం చేస్తాడేమో? అని ఆశ్చర్య వ్యక్తం చేసారు. వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్రప్రధాన కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి హోదా సజ్జల టీడీపీ నేతపై తీవ్ర అసహనం వ్యక్తంచేసారు. అవినీతితో అడ్డంగా నిలువుగా దొరికిన దోపిడి దొంగలు. రాష్ట్రంలో దేశ రాజధానిలో ఏదో జరిగిపోతుందని అందరూ అనుకోవాలన్న ఉద్దేశంతో గత 20 రోజులుగా, ఒక వాతావారణాన్ని క్రియేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆ దోపిడి దొంగలు ఏం కూసినా ఏంవాగినా వాటన్నింటిని రాతల్లో చూపిస్తూ టీవీల్లో వినిపించేందుకు వారి అనుకూల మీడియా శక్తివంచన లేకుండా పనిచేస్తోంది. వారికి నిజాలతో సంబంధం లేదు పూర్తిగా అవాస్తవాలు అబద్దాలైనా సరే నోళ్లన్నీ పెద్దవి చేసుకుని అరుస్తుంటే అవి ఆ మీడియాలో కనిపిస్తూ ఉంటాయి. జనం నమ్మక చస్తారా అనేదే ఆ పచ్చ మీడియా నమ్మకం. ఈ దొంగలందరూ కలిస్తే దానిపేరు తోడు దొంగల పార్టీ అని నామకరణం కూడా చేయవచ్చు. ఎదురుగా ఉండగానే నిలబెట్టి బట్టలన్నీ నిలువుదోపిడీ చేసే పిండారీలు వాళ్లు. చంద్రబాబుతో రామోజీ, రాధాకృష్ణ వంటివారు కలిస్తే లక్షమందికి ధీటైన గోబెల్స్ ముఠా అవుతుంది. ఆ రోజు గోబెల్స్ నాజీ సిద్దాంతాన్ని తీసుకెళ్లడంలో ఉపయోగపడితే వీళ్లు ఎన్‌టిఆర్‌ను పదవినుంచి దించే నుంచి అన్నీ అవాస్తవ ప్రచారాలు చేశారు. తాము చేసేది ప్రజా స్వామ్యానికి దేశానికి అవసరమని సమర్ధించుకొనడం నుంచి చంద్రబాబు చారిత్రక అవసరమని చెప్పడంలో వారు ఎత్తున ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు ఏది చేసిన అది బ్రహ్మాండం అత్యవసరం ప్రజలకు అవసరమైనదని ఆ మీడియా ప్రజలకు చెబుతుంది. ఇదంతా ఈ 20 రోజుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. జైలుకు వెళ్లిన నుంచి వారి అబద్దాలు ప్రచారాలు చేస్తూనే ఉన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేయడమే ఒక అరిష్టమన్నట్లు రిమాండ్‌కు ఎవరు పంపారనేది కూడా అవసరం లేకుండా విడుదల చేయడంటూ అక్రమ కేసులంటూ రాష్ట్రపతి వరకు వెళుతున్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఎలా సంపాదించుకుంటారో కూడా తెలియదు. రాజ్యాంగ వ్యవస్థల్లో న్యాయవ్యవస్థ రాష్ట్రపతి కిందనే పనిచేస్తుంది. ఆ వ్యవస్థనే అక్రమం అని చెప్పగల సత్తా వున్నవాళ్లు. ఇందులో వైఎస్సార్సీపి ప్రభుత్వం చేసింది ఏమిలేదు. కేవలం విచారణ చేసి వివరాలను కోర్టు ముందు పెట్టింది. వాదిస్తే అది కోర్టు పరిధిలో వాదించుకోవాలి. స్కామ్ అనేది పక్కకు పోయి టిడిపిని వేదిస్తున్నారని జనం నమ్మాలని ప్రయత్నం చేస్తున్నారు. వీళ్లు చేసిన దోపిడి గురించి జనం తలకు ఎక్కకూడదు వీలైతే దీని నుంచి సింపతి రావాలని ప్రయత్నం చేస్తున్నారు. దీనికి మేధావులనుకునే వారితో స్టేట్‌మెంట్లు ఇప్పిస్తున్నారు. అతనెవరో సిబిఐ మాజీ డైరెక్టర్ కూడా మాట్లాడుతున్నాడు. సిబిఐ ఇలా కాకుండా వేరే రకంగా విచారణ సాగిస్తుందా?సిబిఐ ఇంతవరకు పెట్టిన ≫2

## వైద్యరంగంలో ఓ సంచలనం
# 'జగనన్న ఆరోగ్య సురక్ష'



శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సీఎం జగన్

### ఇంటింటికి వైద్యం, ఏడు రకాల వైద్యపరీక్షలు
### వైద్య శిబిరాలను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్

**విజయవాడ, సెప్టెంబరు 29, ప్రభాతవార్త' ప్రతినిధి :** రాష్ట్రంలో దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించాలనే లక్ష్యమనే జగనన్న సురక్ష లక్ష్యమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.జగనన్న సురక్ష ఆరోగ్యశిబిరాలను సిఎం క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆరోగ్యకార్యకర్తలు,ఆశా వర్కర్లు ఇంటికి వచ్చి ప్రజల ఆరోగ్య స్దితిగతులను గమనించి నివేదికలను రూపొందిస్తారని తెలిపారు. వైఎస్ జగన్ సమావేశంలో మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధన దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా తీసుకొస్తున్న అనేక మార్పులు ఈ నాలుగేళ్లలో చూశాం. ఇందులో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కూడా ఒక ముఖ్యమైన అడుగుగా భావించాల్సి ఉంది. ఇప్పటివరకు ఏపిలో 90శాతం కుటుబాలు ఆరోగ్యశ్రీ ద్వారా లబ్దిపొందుతున్నాయి. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతివ్యక్తికి, ప్రతిగడపకు, ప్రతి గ్రామానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశం మన జగనన్న సంక్షేమ రాడార్ నుంచి కూడా ఏ ఒక్కరు తప్పించుకోకుండా మెరుగైన వైద్యసేవలుఅందించే గొప్ప కార్యక్రమమే ≫2

# బిజెపి ఒత్తిడితో చంద్రబాబు అరెస్ట్
### సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి వెల్లడి

**అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో:** జాతీయ పార్టీతో ఏ ప్రాంతీయ పార్టీ అయినా నడవకపోతే వచ్చే కాలంలో జగన్ పార్టీకి జగన్‌కి కూడా ఇదే గతి పుడుతుందని కాంగ్రెస్ సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి అధినేత చంద్రబాబు అరెస్ట్‌పై సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ జనతాపార్టీ కుట్రలో భాగమే ఇవన్నీ జరుగుతున్నాయని, ఆంధ్రప్రదేశ్‌లోని రెండు పార్టీలు తొమ్మిదన్నర ≫2


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

వార్త

మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడౌతాడు.

-రవీంద్రనాథ్ ఠాగూర్

# బాలకార్మిక వ్యవస్థకు మూలం పేదరికమే!

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకుల మాట నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధి లేకపోవడమే. చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలను విధించేటప్పుడు ఉన్న శ్రద్ధఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. ఇప్పుడే కాదు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండిబాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేయడం, ప్రకటనలు చేయడం, హర్షధ్వానాలు వ్యక్తం చేయడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో అవి లక్ష్యానికి దూరమైపోతున్నాయి. ఇప్పటి ప్రభుత్వాలే కాదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇదే తంతు కొనసాగుతున్నది. ఫలితంగా ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. మొన్నటి కరోనా సమయంలో బాలకార్మిక వ్యవస్థ ఎంతగా వేళ్లూనుకుపోయిందో బయటపడింది. పరిశ్రమలు, హోటళ్లు, మరికొన్ని వ్యాపార సంస్థలు లాక్‌డౌన్ కారణంగా ఆనాడు మూతపడడంతో పెద్దఎత్తున బాలకార్మికులు బయటకువచ్చారు. సొంత గ్రామాలకు వెళ్లి తమ తల్లిదండ్రులను కలుసుకునేందుకు వారుపడిన ఆరాటం అంతాఇంతా కాదు. ఇప్పుడు మామూలు పరిస్థితులు ఏర్పడడంతో తిరిగి వారు ఆయా ప్రాంతాలకు వలసవెళ్లారు. మళ్లీ అదే వెట్టిలో మగ్గిపోతున్నారు. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవ విషయాలు పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. చాలామంది అధికారులకు ఈ వాస్తవాలు తెలిసినా కాగితాలమీదే రాసుకొని కాలం గడుపుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రధాని నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్‌కలాం లాంటి పెద్దలెందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపిన వారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం వయసుకు మించిన పనుల్లో పసిపిల్లలను నియమించరాదని రాజ్యాంగం చెప్తున్నది. మరొకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనులు వంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరొకచట్టాన్ని తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పులు రాకపోవడం మరింత పెరుగుతుండడంతో 1986లో 57రకాల పనులకు సంబంధించి చిన్న పిల్లలతో చేయించకూడదని ఇంకో చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టాన్ని అతిక్రమించి బాలకార్మికులను పనుల్లో నియమించుకున్నవారిపై కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ప్రయోజనం చేకూరలేదు. 1994లో ఆందోళన చెందిన కేంద్రపాలకులు పటిష్టమైన చర్యలుఆదేశించారు. బాలకార్మిక వ్యవస్థను 2000 సంవత్సరం నాటికిపూర్తిగా నిర్మూలించగలమని ప్రకటించారు. అవి కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఉన్నచట్టాలతో బాలకార్మికుల వ్యవస్థను నిర్మూలించేందుకు 2006 అక్టోబరు పదిన మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే లక్షలాది మంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాలని నడుం బిగించారు. ఈ చట్టం ప్రకారం హోటళ్లు, ఇళ్లు, బార్లు, ఇటుకబట్టీలు ఇలా వివిధ చోట్ల పనిచేసే కార్మికులకు విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని ఆశించారు. బాలలనుపనిలో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతో జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. అయినా ఇవేమీ ఈ వ్యవస్థను రూపుమాపలేకపోతున్నాయి. ఇతరరాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాలకు వచ్చి ఎంతో మంది బాలకార్మికులు వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న విషయం ఇప్పటికీ తరుచుగా బయటపడుతున్నది. ఆ బాలకార్మికులు వారి వారి స్వస్థలాలకు వెళ్లితే తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ఇటుక బట్టీలు నడిచే పరిస్థితులులేవు. ఒకటేమిటి హోటళ్ల పరిస్థితిఅలాగే ఉంది. చట్టాలు తెచ్చామని సంబరపడిపోతే సరిపోదు అమలుకు అవసరమైన సిబ్బందిని, వాతావరణ పరిస్థితులను కల్పించాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఒక విషయాన్ని విస్మరిస్తున్నారు. వీటన్నింటికి మూలం పేదరికమే. లేతవయసులో చదువుసంధ్యలతో ఆటపాటలతో కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతున్నారో ఒక్కసారి ఆలోచించాలి. పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థికపరిస్థితే అన్నది నగ్నసత్యం. ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే చదువులు మాన్పించి వెట్టిలోకి నెట్టేలా చేస్తున్నది. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలు వదిలి చట్టాలు తెచ్చుకొని సంబరపడడం మనలను మనం మోసం చేసుకోవడమే.

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

ప్రాచీన మూఢవిశ్వాసాలను అంటిపెట్టుకోక, నవ్యసత్యాల కోసం సంసిద్ధుడవై ఉండు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### కఠిన చర్యలు తీసుకోవాలి

ఇటీవలి కాలంలో అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఢిల్లీ మెట్రోరైళ్లు నిలుస్తున్నాయి. నిత్యంఏదో ఒక విచిత్రకరమైన సంఘటనలు అందులో చోటు చేసుకుంటున్నాయి. మెట్రోరైళ్లో ప్రయాణికులు ఉన్నారనే విషయాన్ని మరచిపోయి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ ప్రయాణికులందర్నీ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రేమించుకున్న యువతీయువకులు కొంత మంది వారు ఇంట్లో, లేదా ఏదో పబ్లిక్ పార్కులోకి వెళ్లినట్లు కొన్ని చేయరాని పనులు చేస్తున్నారు. అలాగే మరికొంత మంది ధూమపానం చేస్తున్నారు. బస్సుల్లో, రైళ్లల్లో ధూమపానం చేయడం నేరం. ఇలా చేయడం వల్ల అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగి రైళ్లలో ప్రయాణించే వారంతా చనిపోయే ప్రమాదముంది. గతకొన్ని నెలలక్రితం ఒడిశా రాష్ట్రంలో రైలు ప్రమాదం జరిగి కొన్ని వేలమంది చనిపోయారు.

-కూరపాటి శ్రావణ్, జనగామజిల్లా

### పేద పిల్లల చెంతకు ఐబి చదువు

ఒక వ్యక్తి బాగుపడితే ఆ కుటుంబం బాగుపడుతుంది. అటువంటి కొన్నికుటుంబాలుబాగుపడితే గ్రామం అభివృద్ధి చెందుతుంది. అలాంటి కొన్నిగ్రామాలు అభివృద్ధి పథంలో నడిస్తే రాష్ట్రం అభివృద్ధిపరుగులు తీస్తుంది. ప్రతి పేద విద్యార్థి ఉన్నతంగా చదవాలనే ఆశయంతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లుగా విద్యకు ఎనలేనిప్రాధాన్యత కల్పించింది. 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు అన్నిప్రభుత్వ పాఠశాలల్లోఇంగ్లీష్ మీడియం తీసుకువచ్చింది. నాడు, నేడు పనులతో సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దింది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది. ఒకటవ తరగతి నుంచి ప్రారంభించి యేటా ఒక తరగతి చొప్పున పెంచుతూ ప్లస్ 2వరకు ఐబి బోధన అందించేందుకు చర్యలు తీసుకుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళా రైతులను గుర్తించాలి

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలి. రుణాలు, వ్యవసాయ పరికరాలు, రైతు సంఘాలలో ప్రధానమైన బాధ్యత కూడా అమలుచేయాలి. నిధుల కేటాయింపులో నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రత్యేకమైన మహిళ రైతు సదస్సు నిర్వహించాలి.

- వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### పర్యావరణాన్ని పరిరక్షించాలి

వాతావరణంలో సంవత్సరంసంవత్సరానికి విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎండ, వాన, చలి, అన్నీ సహజ స్వరూపాన్నికోల్పోయి విపరీతపరిణామాలు చూపిస్తున్నాయి. ప్రకృతివైపరీత్యాలు సంభవిస్తున్నాయి. కాలాలు, రుతువులు అన్నీ గతులు మార్చుకుంటూ మన గతిని, ప్రగతిని మార్చేస్తున్నాయి. ఒకరకంగా మాడ్చేస్తున్నాయి. పచ్చని చెట్టు, అనువైనవాతావరణం కరువై మేఘాలు నీరై వర్షించడం మానేసి నిప్పై మెరుపులతో పిడుగుల విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఉప్పెనలై ఊళ్లను ముంచేస్తున్నాయి. ప్రకృతి సమతుల్యాన్ని ప్రశాంతంగా కాపాడేనిశ్చల, నిర్మల సముద్రాలు సైతం అనేక జీవనదుల ద్వారా చేరిన అణు విధ్వంసపు ఆనవాళ్లను, సర్వమానవాళి విసర్జనల వ్యర్థాల వికృతాన్ని మురుగు కాలుష్యాన్ని చివరకు కాటికి చేరే కళేబరాలను సైతం ఉస్సూరంటూ మోస్తూ ఉప్పెనలుసృష్టిస్తూ ఊళ్లకుఊళ్ల నేలమట్టం చేస్తున్నాయి. ఈ విధ్వంసాలలో పశుపక్ష్యాదులు, అనేక జీవరాశులు కూడాప్రాణాలు కోల్పోతున్నాయి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### పేదలకు అవకాశం ఇవ్వాలి

నీతి నిజాయితీ సేవాగుణం గల పేదవారికే తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీచేసేందుకు అవకాశం కల్పించాలి. వీలయితే ఇలాంటి గుణాలున్న వారినే ముఖ్యమంత్రిని చేయాలి. ఇలాంటి వారు అధికార పదవుల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అన్ని వర్గాల వారు ప్రయోజనం పొందుతారు. అందరికి అవకాశాలు కల్పించే కాంగ్రెస్ పార్టీ గతంలో కూలిపని చేసుకుని బతికిన నిరుపేదను సిఎం సీట్లో కూర్చోబెట్టింది. అన్నిపార్టీల వారు దీన్నిఆదర్శంగా తీసుకోవాలి. కులం, మతం, ధనం వంటి వాటికి కాకుండా నీతి, నిజాయితీ సేవాగుణం గల వారికి ప్రాధాన్యతనివ్వాలి.

-ఎన్.రామకృష్ణ,నల్గొండజిల్లా

### చట్టాల్లో మార్పులు తేవాలి

ప్రజాజీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని, వారు మాట్లాడే విధానం వారు ప్రాతినిధ్యం వహించే ప్రజలపైనా ప్రభావం చూపుతుందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు నేటి రాజకీయ నాయకులకు సరిగ్గా వరి_స్తాయి. ఈ మధ్యకాలంలో నేతలుఇష్టారాజ్యంగా మాట్లాడడం, అభ్యంతరకరమైన పదజాలంతో మాటల తూటాలు పేల్చడం సర్వసాధారణమైపోయింది. ఇటువంటి పదజాలాన్ని వాడేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు మార్చాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యావిధానంలో మార్పులు అవసరం

**కత్తులు దూసే విద్య వ్యాపారంలో బలవుతున్న బాలల జీవితానికి రక్షణ కల్పించాలి. విద్యార్థులకు విరామ సమయం, ఆటలాడుకునే హక్కు, తగిన సౌకర్యాలు విద్యాసంస్థలు కల్పించాలి. విద్యావేత్తలు సూచించిన విధంగా ఏ తరగతి సిలబస్ ఆ తరగతిలో మాత్రమే బోధించేలా చర్యలు తీసుకోవాలి. భావిభారత పౌరులకు నాణ్య మైన జీవనానికి గ్యారెంటీ ఇస్తూ పనిహక్కును అంటే ఉద్యోగ గ్యారెంటీని కల్పించి ఆపేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని అరికట్టాలి. అప్పుడు మాత్రమే అత్యంత ఆనందదాయకమైన దేశాలసరసన మనదేశం చేరుతుంది. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన ఆనంద దాయక దేశాల జాబితాలో మనదేశం అన్నింటికన్నా చివరిన 136 దేశాలలో 126 వస్థానంలో ఉంది అంటే ఈ దేశంలోనే ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో అర్థంచేసుకోవచ్చు.**

జి.వెంకటేశ్వరరావు

విద్య అనేది ఒక సామాజిక వస్తువు. ఇది సరుకు కాదు. దీనిని మార్కెట్లో అమ్మడం, కొనడం చేయకూడదు. ప్రైవేటీకరణ అనేది విద్యా హక్కును కుదిస్తుంది అంటారు నెల్సన్ మండేలా. 1990లో నూతన ఆర్థిక సంస్కరణల ప్రారంభమైన తర్వాత ప్రభుత్వాలు అన్నిరంగాలతోపాటు విద్యను కూడా తమ పౌరులకు అందించవలసిన సామాజిక బాధ్యత నుండి తప్పుకొని మార్కెట్ శక్తుల చేతిలోకి పూర్తిగా అప్పగించే దిశగా ప్రయాణం ప్రారంభించి ఇప్పటికే మూడు దశాబ్దాలు దాటింది. భారతదేశంలో 1978లోప్రైవేట్ విద్యా సంస్థలలో 3.4 శాతం ఉన్న విద్యార్థులు 1993 నాటికి 9.2 శాతంగా, 2021-22 యుడిఐఎస్ఇ ప్రకారం 2022 నాటికి ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు 33శాతానికి పెరిగారు. ప్రైవేట్ పాఠశాలల సంఖ్య 2.3శాతం నుండి నేడు 23 శాతానికి చేరాయి. ఈ గణాంకాలు గత మూడు దశాబ్దాల కాలంలో దేశంలో పాఠశాలవిద్యలో 90ల తర్వాత పెరిగిన ప్రైవేటీకరణ వేగాన్ని తెలియచేస్తుంది. దాదాపు 8కోట్ల 83లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. 35 లక్షల 41వేల మంది ఉపాధ్యాయులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు. వీరు మొత్తం ఉపాధ్యాయుల్లో 38శాతం ఉన్నారు. యునెస్కో వారి జిఇఎమ్-2022 నివేదిక ప్రకారం 2014 నుండి స్థాపించిన 97వేల పాఠశాలలో 67వేల పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలున్నాయి యునెస్కో గణాంకాల ప్రకారం 187దేశాలలో పాఠశాల విద్యను ప్రైవేట్‌పరం చేసిన దేశాల్లో 15వస్థానంలో ఉంది అంటే భారత్‌లో పాఠశాల విద్య ఎంతవేగంగా మార్కెట్‌పరం అవుతుందో అర్థంచేసుకోవచ్చు. చైనాలో ప్రాథమిక పాఠశాలలో 8.9శాతం సెకండరీ పాఠశాలలో 14.4 శాతం విద్యార్థులు మాత్రమే ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నారు. మన పొరుగునే ఉన్న శ్రీలంకలో సైతం ప్రాథమిక స్థాయిలో 3.2 శాతం మంది విద్యార్థులు మాత్రమే ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారని యునెస్కో గణాంకాలు తెలియచేస్తున్నాయి. భారతీయ సమాజంలో పిల్లలను చదివించుకోవాలని ఆకాంక్ష పెరగడం ఒక సానుకూలం అంశం. గతంలో లాగా పిల్లలకు నాలుగు అక్షరముక్కలు వస్తే చాలు అనుకునే దశ నుండి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఈ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను స్థాపించి నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వం విఫలం కావడం విద్యార్థులు ప్రైవేట్ బాట పట్టడానికి ఒకప్రధాన కారణం. యునెస్కో జిఇఎమ్-2022 ప్రకారం ప్రైవేట్‌కు వెళుతున్న విద్యార్థుల్లో 73శాతం తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందటంలేదని, ఇంగ్లీషు మీడియం విద్య కోసం 12శాతం మంది, 10.2 శాతం ప్రభుత్వ స్కూలు అందుబాటులో లేకపోవడం వలన, 4.7 శాతం ఇతర కారణాలు ప్రైవేట్ బాటపడుతున్నారని తెలియచేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో ప్రతియేడు పాఠశాలలకు ఒక పాఠశాలలో ఐదు తరగతుల వరకు ఒకే ఒక ఉపాధ్యాయుడు బోధిస్తున్నాడు. కానీ ప్రైవేట్ పాఠశాలల్లో 81.4శాతంపాఠశాలలు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఉండకూడదు అని అనేక నివేదికలు, ఎన్ఇపి వంటివి సూచించిన ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై బోధనేతర పనులతో బోధనా సమయం హరించుకుపోతుంది. ఇది ప్రభుత్వ పాఠశాలలో విద్యానాణ్యతను తీవ్రంగా దెబ్బతీస్తుంది. అందువల్ల ప్రభుత్వ పాఠశాలలు సామాన్య ప్రజలను నమ్మకాన్ని కోల్పోతున్నాయి. ఐదు తరగతులకు ఒకే ఒక ఉపాధ్యాయునిచే బోధించడం అంటే విద్యాహక్కును నిరాకరించడమే అవుతుంది. కేంద్ర విద్యాశాఖ గణాంకాల ప్రకారం ఇప్పటికే దేశవ్యాప్తంగా 1:30 నిష్పత్తిలో 10లక్షల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి మొత్తం ఉపాధ్యాయులు 15.7 శాతం అంటే ప్రభుత్వ విద్యపై ప్రభుత్వాల ప్రేమ అర్థమవుతుంది. జాతీయ విద్యావిధానం 1986 కూడా ప్రాథమికస్థాయిలో మాతృ



భాషలో బోధన క్రీడలకు వ్యాయామానికి సముచితస్థానం లౌకికత మానవత విలువలు పెంపొందించడం, విద్యలో సమాన కారకాలు కల్పించడం వంటి లక్ష్యాలను నిర్దేశించింది. నూతన విద్యావిధానం కూడా దాదాపుగా అదేలక్ష్యాలను సూచించింది. దాదాపుగా దేశంలో సగంమంది పిల్లలు చదువుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వహణ, బోధనా విధానాలపై పర్యవేక్షణ లేకుండా భవిష్యత్తు భారతాన్ని నిర్మించలేరు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు సామర్థ్యాలు ఆశించిన మేర లేవనేది అసర్ నివేదిక, యునెస్కో జిఇఎమ్ రిపోర్టుల ద్వారా స్పష్టం అవుతుంది. రెండవ తరగతి స్థాయి పాఠ్యపుస్తకాన్ని చదవగలిగిన 3వ తరగతి విద్యార్థులు 20.5శాతం, ఐదో తరగతి విద్యార్థులు 42.8శాతం, ఎనిమిదో తరగతి విద్యార్థులు 69.2 శాతంమంది మాత్రమే ఉన్నారు. అంటే ఈ విద్యాసంస్థల్లో నాణ్యతను అర్థం చేసుకోవచ్చు. విద్య ప్రైవేటీకరణ విద్యారంగంలో నూతన సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రైవేటీకరణ విధానాలు పాఠశాలలో పెట్టుబడి పెట్టి నిర్వహించడం వరకే పరిమితం కావడం లేదు. విద్య ప్రాథమిక లక్ష్యాన్ని మరిచిపోయేలా నూతన లక్ష్యాలను, నిర్వహణ విధానాలను ప్రవేశపెడుతున్నాయి. ఇవి మార్కెట్ విలువలను పెంచే విధంగా విద్యను మార్చి విద్యలో మాధుర్యాన్ని కోల్పోయేలా చేస్తున్నాయి. విద్యాసంస్థల మధ్య లాభాల పోటీలో భాగంగా పాఠశాలల పనివేళలను పెంచడం, పాఠశాల స్థాయిలోనే పోటీ పరీక్షలకు సంసిద్ధులు చేసే పేరుతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతున్నాయి. దేశంలో సంఘటిత రంగంలోపనిచేస్తున్న వారు ఆరుశాతం మాత్రమే ప్రస్తుతం ప్రతి సంవత్సరం 24 మిలియన్ల మంది ఉద్యోగాల కోసం సిద్ధం అవుతున్నారు. కానీ వారిలో అరమిలియన్ మంది మాత్రమే సంఘటిత రంగంలో ఉద్యోగం పొందగలుగుతున్నారు. ఈ సంఘటిత రంగంలో ఉద్యోగం కోసం తల్లిదండ్రులు నాణ్యమైన విద్య అందుతుంది అనే ఉద్దేశ్యంతో కార్పొరేట్ విద్యాసంస్థలలో లక్షల రూపాయల ఫీజులను చెల్లించి వారి పిల్లలను చేరుస్తున్నారు. కానీ ఈ విద్యాసంస్థలు విద్యార్థుల మానవ మేధస్సుగా కాకుండా ఒక రోల్ నెంబర్‌లాగా చూడడం, ర్యాంకుల యంత్రాలుగా భావించడంతో విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడి గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థుల ఆత్మహత్యలను కూడా చూడవలసి వస్తుంది. ఎన్‌సిఆర్‌ఇ గణాంకాల ప్రకారం 18 సంవత్సరాలలోపు విద్యార్థులు ఆత్మహత్యలు 2021 నాటికి మొత్తం ఆత్మహత్యలలో ఎనిమిది శాతానికి చేరాయి. 2017 నాటి కంటే 70శాతం పెరిగాయి. ప్రైవేట్ రంగంలో విద్యాసంస్థలను నియంత్రించడానికి ప్రతిరాష్ట్రంలో వేర్వేరు నిబంధనలున్నాయి. మన రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల నియంత్రణకు 1993 జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చారు. దాని ప్రకారం పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ నిష్పత్తి 1:20, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో 1:40 మించకుండా ఉండాలి. కానీ అనేక అధిక శాతం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యలో 1:30 ఇతర సెక్షన్‌లలో 1:60 అని వేదికలుతెలియచేస్తున్నాయి. 3.75 లక్షల కోట్ల డాలర్ల జిడిపితో ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం 2025 నాటికి చేరిప్రపంచంలో ఐదు ట్రిలియన్ల డాలర్లతో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆవిర్భవించబోతుందని ప్రధాని ఘనంగా చెప్పుకుంటున్న దేశంలో భావిభారత పౌరుల విద్యకోసం మూడు శాతంలోపు మాత్రమే ఖర్చు పెడుతూ విద్యను అందించవలసిన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ చేతుల్లో పెట్టడం దేశభక్తి అవుతుందా? విద్యార్థులకు అసమాన అవకాశాలను కల్పించే ఈ విద్యావ్యవస్థను మార్చి కొఠారి కమిషన్ సూచించిన విధంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలుచేయాలి. కత్తులు దూసే విద్య వ్యాపారంలో బలవుతున్న బాలల జీవితానికి రక్షణ కల్పించాలి. విద్యార్థులకు విరామ సమయం, ఆటలాడుకునే హక్కు, తగిన సౌకర్యాలు విద్యాసంస్థలు కల్పించాలి. విద్యావేత్తలు సూచించిన విధంగా ఏ తరగతి సిలబస్ ఆ తరగతిలో మాత్రమే బోధించేలా చర్యలు తీసుకోవాలి. భావిభారత పౌరులకు నాణ్యమైన జీవనానికి గ్యారెంటీ ఇస్తూ పనిహక్కును అంటే ఉద్యోగ గ్యారెంటీని కల్పించి ఆపేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని అరికట్టాలి. అప్పుడు మాత్రమే అత్యంత ఆనందదాయకమైన దేశాలసరసన మనదేశం చేరుతుంది. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన ఆనంద దాయక దేశాల జాబితాలో మనదేశం అన్నింటికన్నా చివరిన 136 దేశాలలో 126 వస్థానంలో ఉంది అంటే ఈ దేశంలోనే ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ●

# వ్యసనాలకు బానిసవుతున్న యువత

బుగ్గన మధుసూదనరెడ్డి

అతి చిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలు అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణాజ్ఞానం కోల్పోయి చెడు స్నేహాల బారినపడి ఇటు ధూమపానం, అటు మద్యపానం చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీజనకులకు పుట్టెడు దు:ఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళన, ఆవేదన కలిగించే విషయం. కాయకష్టం చేస్తూ తాము తిని తినగానక తమ పిల్లల ఉన్నత, ఉజ్వల భవిష్యత్తు కోసం వారికి చక్కటి విద్యాబుద్ధులు చెప్పించడం కోసం పైసా పైసా కూడబెట్టి వారి చేతికి అందిస్తే వారు ఆ పైసలతో సినిమా, షికార్లు అంటూ ఎడాపెడా ఖర్చు చేస్తూ వారి విద్యాభ్యాసాన్ని అటకెక్కించడం ఏమేరకు భావ్యమో ఒకసారి యువత విచక్షణాజ్ఞానంతో ఆలోచించాలి. అలాకాకుండా చదువు మీద ఏమాత్రం ధ్యాస పెట్టకుండా ఆడింది ఆటగా పాడింది పాటగా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూపోతే మాత్రం ఇటు మీ బంగారు భవిష్యత్తు, అటు మీ తల్లిదండ్రులు వారి మీద పెట్టుకున్న కోటి ఆశలు ఆడియాశలుగా మారి బూడిదలో పోసిన పన్నీరులా మిగిలిపోవడం తథ్యం. ఏది



ఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈ అత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు, రాబందుల్లా, పిశాచుల్లా పీక్కుతినే అతి క్రూరమైన స్వభావం వీటి సొంతం. అలాగే పొరపాటున, దురదృష్టవశాత్తు ఈ రెండు శాపగ్రస్తం, కుదిబండ వంటి వీటికి లొంగిపోతే యువత తమతోపాటు ఈ ఆరోగ్యకరమైన సమాజాన్ని సైతం భ్రష్టుపట్టించిన వారవుతారు. వీటి బారిన పడినవారు తమ జీవితంలో కోలుకోలేని దెబ్బతింటారు. కాబట్టి ఇప్పటికైనా నిద్రాణావస్థలో ఉన్న యువత అతి తొందరగా మేల్కొని, ఒళ్లుదగ్గర పెట్టుకొని కాస్తంత బాధ్యతతో మెలుగుతూ ఈ రెండు భయంకరమైన విష సర్పాల, క్రూర మృగాల వంటి ధూమపానం, మద్యపానం వంటి వాటికి ఆమడదూరంలో ఉండాలి. వీటికి దూరంగా ఉంటూ తమ విలువైన కెరీర్‌ను అభివృద్ధి చేసుకుంటే మాత్రం నేటి యువత అటు తమ జీవితాలను చక్కబెట్టుకోవడంతోపాటు ఇటు ముమ్ముందు ఈ దేశాన్ని, వారి తల్లిదండ్రులను సైతం ఉద్ధరించిన వారవుతారు. తోటి వారిని కూడా ఈ అలవాట్లకు దూరంగా ఉంచేలా ప్రయత్నించాలి. తోటి స్నేహితులు ఇలాంటి అలవాట్లకు గురి అయితే వాటి నుండి దూరంగా ఉంచేలా వారిని ప్రోత్సహించాలి. వారి ఉజ్వల భవిష్యత్ అత్యంత తేజోవంతంగా ఒక వెలుగు వెలుగుతుంది. అందుకు ఈ సభ్యసమాజం యావత్తు తీవ్ర కృషి సల్పాలి. ●

# కార్మిక చట్టంలో సవరణలు చేపట్టాలి

వి.యస్.బోస్

స్వాతంత్ర్యానికి ముందు వలస పాలనలో కనీస వేతనాలు, సమగ్ర చట్టంలేక యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా కార్మికుల శ్రమను దోచుకునేవారు. అనేక పోరాటాల తర్వాత భారత ప్రభుత్వం 1948లో కనీస వేతనాల చట్టాన్ని తెచ్చింది. ఈ చట్టం ఉద్దేశం చట్టంలో నిర్దేశించిన వేతనాల కన్నా తక్కువ చెల్లించడం నేరం. యాజమాన్యాలు చెల్లించగల శక్తిని బట్టి ఎక్కువ వేతనం చెల్లించితే ఎలాంటి అభ్యంతరం ఉండదు. ఈ చట్టం లక్ష్యం చాలాస్పష్టంగా ఉంది. ప్రతి కార్మికుడు తన కుటుంబ జీవనానికి అయ్యే ఖర్చులు, పిల్లల చదువులు, వైద్యం, వినోదం, పెళ్లిళ్లు, వృద్ధాప్య అవసరాలకు కావల్సిన డబ్బులు కార్మికుడికి వేతనం ద్వారా యాజమాన్యాలు చెల్లించాలి. అందువలన ఉత్తమ జీవన ప్రమాణాలు కల్పించగలిగిన ఉపాధి కలుగచేయడం ప్రభుత్వానికి రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలలో ఒకటి. అదేరకంగా యాజమాన్యాలు కార్మికులను తమ ప్రయోజనాల కొరకు శ్రమ దోపిడీ చేయకుండా నిరోధించడం ప్రభుత్వ బాధ్యత అని కూడా రాజ్యాంగం ప్రకటించింది. అందుకే కార్మికులకు సాంఘికన్యాయం కల్పించడానికి ఈ చట్టం తీసుకురావడం జరిగింది. ఈచట్టం అమలు కొరకు లేబర్ అధికారులను నియమించడం కూడా చట్టంలో చెప్పడం జరిగింది. కానీ కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం 29 కార్మిక చట్టాలతోపాటు కనీస వేతనాలచట్టాన్ని కూడా సమూలంగా ఎత్తివేసి వేతనాల పర్యవేక్షకులుగా ఉన్నలేబర్ అధికారులను తీసవేసింది. ప్రధాని చేసిన చట్టాలు ఇంకా మన రాష్ట్రంతోపాటుఅనేక రాష్ట్రాల్లో అమలు కాలేదు. ఒకవేళ ఈ చట్టాలు అమల్లోకి వస్తే వలస పాలనలో కార్మికులు అనుభవించిన బానిస వ్యవస్థను తలపించే కష్టాలను కార్మికులు చవిచూడవలసి వస్తుంది. గతంలో మూడు సంవత్సరాలకొకసారి కనీసవేతనాలు సవరించాలనే నిబంధన ఉన్నప్పటికీ దానిని ఐదు సంవత్సరాలకు పెంచారు. ఈ చట్ట ప్రకారం మన రాష్ట్రంలో గుర్తించబడ్డ 72 షెడ్యూల్ ఇండస్ట్రీలకు మాత్రమే కనీస వేతనాలు వర్తిస్తాయి. షెడ్యూల్‌లో లేని అనేక కొత్త పరిశ్రమలు, కార్ఖానాలు వచ్చినప్పటికీ అందులో పనిచేసే కార్మికులకు ఎలాంటి వేతనభద్రత లేదు. వారి పరిస్థితి దయనీయం. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి70 సంవత్సరాలు దాటినా కార్మికులకు డిఏతో కూడిన వేతనాలు చాలాచోట్ల లేవు. మన రాష్ట్రంలో కనీస వేతనాల పెంపుదలకు ఐదు సంవత్సరాల కాల పరిమితి పెట్టినా అమల్లో 12 సంవత్సరాలు దాటినప్పటికీ కనీస వేతనాల చట్టాల్లో ఎలాంటి మార్పులేదు. కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా 14 సంవత్సరాలకు తెలంగాణ ప్రభుత్వం ఐదు పరిశ్రమలకు సంబంధించి కనీసవేతనాలు సవరించింది. కానీ కొంత మంది పారిశ్రామికవేత్తలు అభ్యంతరాలు మూలంగా గజిట్‌లో ముద్రించి అమలు చేయకుండా నిలిపివేసింది. కనీస వేతన రంగంలో ఉన్న లక్షలమంది కార్మికులను ప్రభుత్వం లెక్కచేయకుండా పిడికెడు మంది పారిశ్రామికవేత్తల మాటలకు విలువ ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రమదోపిడీదారుల పక్షాన నిలబడింది అనేది స్పష్టమైంది. 5జిఒలకు ఈ గతి పడితే 72 షెడ్యూల్ ఇండస్ట్రీలో మిగిలిన వాటి పరిస్థితి అందులో పనిచేస్తున్న కార్మికుల గతి ఏమిటనేది కార్మిక వర్గం అర్థం చేసుకోవాలి. ఈ మొత్తం అస్తవ్యస్త వ్యవహారానికి ప్రభుత్వానిది బాధ్యతా కాదా? ఈ 14 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేలు, ఎంపిలు మంత్రులు ఎన్నిసార్లు వేతనాలు పెంచుకున్నారో ఎంత పెంచుకున్నారో పరిశీలిస్తే వారి నైతికతను కార్మికులు ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. నిర్దిష్టమైన కనీస వేతనాలు లేక బాధపడుతుంటే ప్రభుత్వాలు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ స్కీం వర్కర్లు, పార్ట్‌టైం వర్కర్ లాంటి అనేక విధానాలు ప్రవేశపెట్టి కార్మికులకు భద్రతలేని ఉద్యోగం, తక్కువ వేతనాలు పొందే వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఇలాంటి కార్మికులు మన రాష్ట్రంలో సుమారు 2.5 లక్షల మంది దేశంలో కోట్లాది మంది ఒక అంచనా ప్రకారం ఉన్నారని తెలుస్తున్నది. 1970 కాంట్రాక్టు చట్టం ప్రకారం కూడా పర్మినెంట్ లక్షణాలు కలిగిన ఉద్యోగాల్లో కాంట్రాక్టు ఇతర పేర్లతో కార్మికులను నియమించడం నిషేధించబడింది. ఈ చట్టప్రకారం ఒక కార్మికుడు 240 రోజులు కాంట్రాక్టు విధానంలో పనిచేస్తే కచ్చితంగా పర్మినెంట్ చేయాలని చట్టం చెపుతుంది. కాంట్రాక్ట్ చట్టంలోని ఈ నిబంధనలు ఎక్కడా అమలు జరగడం లేదు. కార్మికులకు కనీస వేతనాలు సవరించకుండా, కాంట్రాక్టు విధానాన్ని విచ్చలవిడిగా అమలు చేస్తూ ప్రభుత్వాలురాజ్యాంగ స్ఫూర్తిని మంటకలిపి శ్రమదోపిడీకి పచ్చజెండా ఊపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 10వ పేకమిషన్ సిఫార్సుల ప్రకారం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 19వేలు కనీస వేతనం చెల్లించాలని, ప్రతి సంవత్సరం 10శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని, మూడు సంవత్సరాల తర్వాత పై గ్రేడ్‌కు ప్రమోషన్ ఇవ్వాలని సిఫార్సు చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ కార్మికులకు పే కమిషన్ సిఫార్సులు అమలు చేసి కాంట్రాక్టు కార్మికులకు మొండిచేయి చూపించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను ఉపేక్షిస్తూ 2016లో సుప్రీంకోర్టు చెప్పినట్లు 1976చట్టం ప్రకారం సమానపనికి సమాన వేతనం చెల్లించకుండా కమిటీలు ఇచ్చినటువంటి సిఫార్సులు అమలు చేయకుండా న్యాయబద్ధమైన కనీస వేతనాలు పెంచకుండా కార్మికుల శ్రమను విశృంఖలంగా ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటూ అటు పారిశ్రామికవేత్తలు దోచుకోవడానికి అవకాశాలు సృష్టించారు. దోచుకోవడానికి కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ లాంటి విధానాలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టివాటి అమలు కొరకు కార్మికులను నియమించుకున్నారు. వారికిపెట్టిన పేరు స్కీం వర్కర్లు. వారికి చెల్లించే వేతనం పేరు గౌరవ వేతనం. ఇది ప్రస్తుత కాలంలో ప్రజాప్రతినిధులు లక్షల జీతాలు తీసుకుంటూ వీరికి వేలల్లో జీతాలు చెల్లించడం హాస్యాస్పదం, అమానుషం. వీరందరు న్యాయమైన వేతనాల కోసం, పర్మినెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తూ రిటైర్మెంట్ దశకు చేరుకుంటున్నారు. రిటైర్మెంట్ అయిన స్కీం వర్కర్లకు1972 గ్రాట్యుటీ చట్టం ప్రకారం ఎలాంటి గ్రాట్యుటీ, పెన్షన్ లేకుండా ఉట్టి చేతులతో కన్నీళ్లతో ఇంటికి చేరవల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో ప్రజాసేవ చేస్తామని ముందుకు వచ్చిన రాజకీయ నాయకులు అప్పలంగా పెన్షన్ పొందుతున్నారు. ప్రజాసేవ పేరుతో రాజకీయాలు చేస్తున్న వారికి జీవనం కోసం స్కీం వర్కర్‌గా పనిచేస్తున్న వారికి ఉన్న వ్యత్యాసం పరిశీలిస్తే ఏ మానవ సమాజంలోనూ ఇలాంటి పరిస్థితులు ఉండవనేది వాస్తవం. ఇలాంటి పరిస్థితులకు కారణమైన రాజకీయ వ్యవస్థను చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యమా లేక రాచరికమా అనే అనుమానం ప్రజలకు కలుగకమానదు. ఎన్నికల సమయంలో కాంట్రాక్టు విధానం రద్దు చేస్తామన్న ప్రభుత్వాలు రద్దు చేయకపోగా కొత్త నియామకాలు కూడా కాంట్రాక్టు పద్ధతిలో నియమించడం దురదృష్టకరం. నైపుణ్యం లేని కార్మికుల నుండి అతి నైపుణ్యం కలిగిన కార్మికుని వరకు ఇంజినీర్, డాక్టర్, టీచర్, ప్రొఫెసర్ అనే తేడా లేకుండా విద్య, వైద్యం, సేవా, ఉత్పత్తి లాంటి అన్ని రంగాలు అన్ని చోట్ల కాంట్రాక్టు విధానం దర్శనమిస్తూ తనవికృత రూపాన్ని ప్రదర్శిస్తూ సభ్య సమాజాన్ని ప్రశ్నిస్తున్నాయి. కార్మికులు ఎన్ని పోరాటాలు చేసినా వేతనాల్లో న్యాయమైన పెంపుదల పొందడం లేదు. వారు సృష్టించిన సమాజ సంపదలో సరైన వాటా పొందలేకపోతున్నారు. ప్రభుత్వాలు దోపిడీ విధానాలను విడనాడి సంక్షేమ విధానాలను అమలు చేయాలి. లేకపోతే ప్రభుత్వాలను మార్చవల్సిన సమయం ఆసన్నమైందని అర్థం చేసుకోవాలి. ●

# బెలూచిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి, 52 మంది మృతి



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 29:** పాకిస్తాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్ లో శక్తిమంతవైన బాంబుపేలుడు సంభవించింది. ఓ మసీదు ప్రాంగణంలో జరిగిన ఈ ఘటనలో ఆత్మాహుతి దాడిగా తెలుస్తోంది. మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని మస్తుంగ్ జిల్లాలోని ఓ మసీదు వద్ద శుక్రవారం మధ్యాహ్నం ర్యాలీ నిర్వహించారు. ఇందులో పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఆ సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 52 మంది మృతిచెందగా మరో 50 మంది పైగా గాయపడినట్లు పాక్ మీడియా వెల్లడించింది. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ర్యాలీ పర్యవేక్షణ విధుల్లో ఉన్న డిఎస్పీ నవాజ్ గాష్కోరి కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. డిఎస్పీ కారు వద్దే పేలుడు సంభవించినట్లు తెలిపారు. ఆత్మాహుతి దాడిగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. ఓ సూసైడ్ బాంబర్ డిఎస్పీ కారు పక్కనే నిలబడి తను తాను పేల్చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనాస్థలంలో ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మిలాదున్నబీ సందర్భంగా నిర్వహించిన దాడిలో ఈదుర్ఘటన చోటుచేసుకుంది. మరో 130 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిలోకూడా పలువురిపరిస్థితి మరింత విషమంగా ఉంది. పండగ వేళ మసీదువద్దజరిగిన భారీ బాంబు పేలుడుతో భారీగా ప్రాణ నష్టం చెలరేగినట్లు పాకిస్థాన్ మీడియా ప్రకటించింది. చనిపోయినవారిలో ఒక పాకిస్థాన్ పోలీస్ అధికారి కూడా ఉన్నట్లు తేలింది. బెలూచిస్థాన్‌ప్రావిన్స్ లోని మస్తుంగ్ జిల్లాలోని మసీదువద్ద మధ్యాహ్నం భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున జనం హాజరుకావడంతో శక్తివంతమైన బాంబు పేలిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇది ఆత్మాహుతి దాడి అని పోలీసులు అధికారులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. విధినిర్వహణలో ఉన్న డిఎస్పీ నవాజ్ గాష్కోరీ కూడా బాంబు పేలుడులో దుర్మరణం పాలయ్యారు.

డీఎస్పీ ఉన్న కారువద్దనే ఆ బాంబు పేలుడు జరిగింది. ఒక సూసైడ్ బాంబర్ డీఎస్సీ కారు పక్కనే నిలబడి తనను తాను పేల్చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన ఎలా జరిగింది అనేది మాత్రం ఇంకా వెల్లడికాలేదు. ఈ దాడికి మేమే కారణం అంటూ మరే ఇతర ఉగ్రవాద సంస్థకూడా ప్రకటించుకోలేదు.

# 'కావేరీ' పోరుతో స్తంభించిన కర్ణాటక



## 44 విమానాలు రద్దు, స్కూళ్లు బంద్

బెంగళూరు, సెప్టెంబరు 29: కర్ణాటక ప్రభుత్వం పొరుగున ఉన్న తమిళనాడుకు కావేరీ నీటిని విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ కన్నడ, రైతు సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ శుక్రవారం ఉద్ధృతంగా కొనసాగింది. బంద్‌కు మద్దతుగా హోటళ్లు, విద్యా, వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ట్యాక్సీలు, ఆటోలు కూడా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. యాప్ ఆధారిత ట్యాక్స్ సేవలు కూడా పనిచేయలేదు. దీంతో కర్ణాటక స్తంభించింది. అటు బంద్ ప్రభావం విమాన రాకపోకలపైనా పడింది. బెంగళూరు విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం 44 విమాన సర్వీసులు రద్దయ్యాయి. బంద్ నేపథ్యంలో చాలా మంది ప్రయాణికులు తమ టికెట్లను క్యాన్సిల్ చేసుకోవడంతో ఈ విమాన సర్వీసులను రద్దుచేసినట్లు తెలుస్తోంది. కర్ణాటక రక్షణ వేదికె, జయ కర్ణాటక సంఘం, ఇతర కన్నడ సంఘాలు, రైతు సంఘం, హసిరుసేన, చెరకు సాగుదారుల సంఘం, ట్యాక్సీ-ఆటోరిక్షా సంఘాలు, కర్ణాటక చలనచిత్ర వాణిజ్య మండలి, సినిమా కళాకారుల సంఘం తదితర 100కుపైగా సంస్థలు ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. శుక్రవారం ఉదయం ఆరు నుంచే బంద్ మొదలైంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు చోట్ల ఆందోళన కారులు నిరసన చేపట్టారు. మైసూరులో బస్టాండ్ ఎదుట రైతు సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. దీంతో బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిక్కమంగళూరులో కొందరు ఆందోళనకారులు పెట్రోల్ బంక్‌లోకి దూసుకొచ్చి బలవంతంగా మూసివేయించే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటి వరకు 50 మందికిపైగా ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బంద్ దృష్ట్యా శుక్రవారం అర్ధరాత్రి వరకు రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పలు చోట్ల సిఆర్‌పిఎఫ్ బలగాలను మోహరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కెఆర్ఎస్ ఆనకట్ట, పర్యాటక, చారిత్రక కట్టడాల వద్ద ప్రభుత్వం భద్రతను పెంచింది. అటు తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. తమిళనాడు వెళ్లే వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. గురువారం రాత్రి 10 గంటల తర్వాత తమిళనాడుకు వెళ్లే కెఎస్ఆర్టీసీ బస్సులను ముందు జాగ్రత్త చర్యలు శుక్రవారం అర్ధరాత్రి వరకు నిలిపివేశారు. మరోవైపు కన్నడ సంఘాలకు వ్యతిరేకంగా తమిళనాడులోనూ కొన్ని చోట్ల ఆందోళనలు కొనసాగాయి.

# ట్రూడో అనుకున్నదొకటి..అయ్యిందొకటి: నిజ్జర్ ఊసెత్తని అమెరికా!

**ఒట్టావా, సెప్టెంబరు 29:** నిజ్జర్ హత్య విషయంలో ఓ పక్క అమెరికా మద్దతు మాకే అని కెనడా చెబుతున్నా, ఆ విషయంపై బహిరంగంగా మాట్లాడేందుకు వాషింగ్టన్ ఇష్టపడడం లేదు. తాజాగా భారత విదేశాంగ మంత్రి జైశంకర్, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాల్లో కీలక అంశాలపై చర్చించారు. కెనడాతో దౌత్యవివాదం తలెత్తిన తర్వాత ఇరు దేశాల మధ్య జరిగిన ఉన్నతస్థాయి సమావేశం ఇదే కావడంతో ప్రాధాన్యం సంతరించుకొంది. ఈ భేటీపై జైశంకర్ ట్వీట్ చేశారు.' నా మిత్రుడు, అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో భేటీ కావడం సంతోషంగా ఉంది.



విస్తృత స్థాయి అంశాలు, అంతర్జాతీయ విదేశాంగ శాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో భేటీ కావడం సంతోషంగా ఉంది. విస్తృతస్థాయి అంశాలు, అంతర్జాతీయ పరిణామాలపై చర్చించాం. త్వరలో జరగబోయే 2ప్లస్2 భేటీకి సంబంధించిన అంశాలపై చర్చించాం' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. అమెరికా విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. మరోవైపు ఈ సమావేశంపై అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ' జీ20 భారత్ నేతృత్వంలో లభించిన ఫలితాలు, ఇండియా-మిడిల్‌ఈస్ట్-యూరప్ కారిడార్, అత్యున్నత శ్రేణి మౌలిక వసతులపై పెట్టుబడులు వంటి అంశాలను మాట్లాడుకొన్నారు. భవిష్యత్తులో జరగబోయే 2ప్లస్2 భేటీఅ కోసం ఇరు దేశాల మధ్య ముఖ్యంగా రక్షణ, స్పేస్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో సమన్వయం కొనసాగడం అవసరమని బలంగా విశ్వసిస్తున్నారు' అని వెల్లడించారు. ఇరు దేశాల మంత్రుల భేటీ అనంతరం ఈ ప్రకటన వెలువడింది. 2ప్లస్2 భేటీ తేదీలను మాత్రం వెల్లడించలేదు. సాధారణంగా యేటా ఈ సమావేశం నవంబరు తొలి అర్ధ భాగంలో జరుగుతుంది. ఈ సమావేశాల్లో ఇరు దేశాల విదేశాంగ, రక్షణ శాఖ మంత్రులు పాల్గొంటారు. భారత్-అమెరికా విదేశాంగ మంత్రులు, నిజ్జర్ వ్యవహారంపై గుంభనంగా వ్యవహరించారు. ఈ విషయం చర్చకు వచ్చిందా, రాలేదా అనే విషయం కూడా వెల్లడించలేదు. దీనిపై అడిగిన ప్రశ్నలకు జవాబు ఇచ్చేందుకు అమెరికా మంత్రి ఆంటోనీ బ్లింకెన్ నిరాకరించారు.' నా మిత్రుడు, సహచరుడు జైశంకర్‌ను విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయానికి ఆహ్వానించడం సంతోషంగా ఉంది. జీ20, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వంటి చాలా అంశాలపై చర్చలు జరిగాయి' అని వెల్లడించారు. స్టేట్ డిపార్ట్‌మెంట్ ట్రీటీ రూమ్‌లో జరిదిన ఫోటో సెషన్‌లో ఇరు దేశాల మంత్రులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ జీ20 సదస్సుకు సహకరించినందుకు అమెరికాకు ధన్యవాదాలు తెలిపారు. నిజ్జర్ హత్యపై అమెరికన్లు తమతోనే ఉన్నారని కెనడా ప్రధాని ట్రూడోప్రకటించారు. కానీ ఈ భేటీపై ప్రకటన సమయంలో ఆ ప్రస్తావనే లేకపోవడం విశేషం. అంతకుముందు జైశంకర్ అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సలీవాన్‌తో శ్వేత సౌధంలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల బంధాన్ని ముందుకు తీసుకెళ్లడంపై చర్చించినట్లు జైశంకర్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

# మేనకా గాంధీపై ఇస్కాన్ రూ.100 కోట్ల పరువు నష్టం దావా!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** తమపై బిజెపి ఎంపి మేనకా గాంధీ చేసిన ఆరోపణలను ఇస్కాన్ తీవ్రంగా పరిగణించింది. ఆమెపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేసింది. గోశాలల్లోని గోవులను ఇస్కాన్ కబేళాలకు అమ్ముకుంటోందని మేనకాగాంధీ ఆరోపించారు. ఈ ఆరోపణలను ఇస్కాన్ ఖండించింది. ఆమె వ్యాఖ్యలు భక్తులను తీవ్రంగా గాయపరిచాయి. ఈ నేపథ్యంలో రూ.100 కోట్ల పరువునష్టం నోటీసులు పంపించింది. కోల్‌కతాలోని ఇస్కాన్ ఉపాధ్యక్షుడు రాధారమణ్ దాస్ మాట్లాడుతూ మేనకాగాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్కాన్ భక్తులను ఆమె వ్యాఖ్యలు బాధించాయని, ఆమెకు వంద కోట్ల పరువు నష్టం నోటీసులు పంపించామన్నారు. ఆమె చేసిన నిరాధార ఆరోపణలపై తాము అన్ని విధాలుగా న్యాయపరంగా పోరాడుతామన్నారు. ఇస్కాన్‌పై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఎలాంటి ఆధారాలు లేకుండా ఇంత పెద్ద సంస్థపై ఎలా ఆరోపణలు చేశారని ప్రశ్నించారు. కబేళాలకు గోవుల్ని అమ్ముకుంటున్నారని, ఇది దేశంలో జరుగుతున్న అతిపెద్ద మోసమని మేనకాగాంధీ ఆరోపించారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న ఇస్కాన్ తమ గోశాలల్లో ఉన్న గోవుల్ని అమ్ముకుంటున్నారని చెప్పిన వీడియో ఒకటి వైరల్‌గా మారింది. ఇటీవల ఎపిలోని అనంతపురంలో ఉన్న గోశాలను సందర్శించినట్లు ఆమె చెప్పారు. అక్కడ పాలిచ్చే ఆవు ఒక్కటి కూడా లేదని, దూడలు కూడా లేవని, మొత్తం డెయిరీలో ఒక్కటి కూడా పాలిచ్చే ఆవు లేదని, అంటే అక్కడ ఉన్న ఆవుల్ని అమ్ముకున్నారని తెలుస్తోందని ఆమె ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను ఇస్కాన్ ఖండించింది. ఆమె చేసిన ఆరోపణలు నిరాధారమని పేర్కొంది. గోవులు, ఆవుల సంరక్షణకు అధిక ప్రాధాన్యతిస్తామని ఇస్కాన్ జాతీయ ప్రతినిధి యుధిష్టర్ గోవింద దాస్ తెలిపారు. భారత్‌లోనే కాకుండా యావత్ ప్రపంచంలో గాము గోవుల్ని పోషిస్తున్నట్లు తెలిపింది. గోవులకు జీవితాలను ప్రసాదిస్తున్నామని, వాటికి కబేళాలకు అమ్మడంలేదని ఇస్కాన్ స్పష్టంచేసింది.

# రెండువేల నోట్ల మార్పిడి గడువు పెంపు? నేటితో ముగుస్తున్న కరెన్సీ మార్పిడి గడువు

**ముంబయి, సెప్టెంబరు 29:** రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను మార్పిడిచేసుకోడానికి ఈనెల 30వ తేదీ చివరి తేదీగా ఉన్న గడువును రిజర్వుబ్యాంకు పొడిగించాలన్న విజ్ఞప్తులు అందుతున్నాయి. అయితే చెలామణిలో ఉన్న రెండువేల రూపాయల నోట్లలో ఇప్పటివరకూ 93శాతం మార్పిడిచేసుకోవడం లేదా బ్యాంకుల్లో డిపాజిట్‌చేయడం వంటివిజరిగాయని చెపుతున్నారు. మొత్తంగాచూస్తే 3.32 లక్షల కోట్లవరకూ నోట్లు చెలామణిలో ఉన్నవాటిని మార్పిడిచేసున్నట్లు ఈనెల ఒకటవ తేదీ రిజర్వుబ్యాంకుప్రకటించింది. అయితే మరింతగా ఒత్తిడి పెరుగుతున్నందున అక్టోబరు నెలాఖరువరకూ ఈ గడువును పెంచాలని ఆర్బీఐ యోచిస్తున్నట్లు తేలింది. ప్రాథమికంగా ఆర్బీఐ సెప్టెంబరు 30వ తేదీని చివరి తేదీగా నిర్ణయించింది. ఆలోపే రెండువేల రూపాయల కరెన్సీనోట్లను మార్పిడి చేసుకోవాలని సూచించింది. మొత్తంగా ఈనెల ఒకటవ తేదీనాటికి 93శాతం కరెన్సీనోట్లు తిరిగి బ్యాంకులకు చేరాయని ఆర్బీఐ ప్రకటించింది. ఆగస్టు 31వ తేదీ నాటికి 0.24 లక్షలకోట్ల నోట్లు ఇప్పటికీ చెలామణిలో ఉన్నాయని, బ్యాంకునోట్లు 3.14 లక్షల కోట్లుగా ఉంటే 88శాతం చెలామణిలో ఉన్నాయని ఈనోట్లు జులై బ్యాంకులకు 31నాటికే చేరినట్లు వెల్లడించింది. గడచిన మే 19వ తేదీ రిజర్వుబ్యాంకు రెండువేల రూపాయల నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లుప్రకటించింది. కరెన్సీ నోట్ల ప్రక్షాళనలోభాగంగా ఈప్రక్రియ చేపడుతున్నట్లు వెల్లడి అయింది. క్లీన్‌నోట్ పాలసీ కింద ఆర్బీఐ రెండువేల నోట్లను తప్పించి చిన్న డినామినేషన్‌నోట్లను మాత్రమే చెలామణిలో కొనసాగించింది. నూరుశాతం లక్ష్యాల సాధన దిశగా ఉన్నట్లు ఒక బ్యాంకరు తెలిపారు. కొందరు విదేశాల్లో ఉన్నారని, మరికొందరు అస్వస్థతకు గురికావడం ఇతరత్రా కారణాలవల్ల



మార్పిడిచేసుకోలేనందున గడువును కూడా పెంచుతున్నట్లు బ్యాంకర్లు చెపుతున్నారు. విదేశీయులకోసం ఆర్బీఐ ఈ ప్రత్యేకగడువు పెంచే అవకాశం ఉందని ఆర్బీఐ మాజీ డిప్యూటి గవర్నర్ ఆర్‌గాంధీ అన్నారు. అయితే బ్యాంకులవద్ద మాత్రం ఈ నోట్ల మార్పిడికి ఎలాంటి రద్దీ కనిపించడంలేదు. రోజువారి నోట్లమార్పిడి, డిపాజిట్‌చేయడం వంటివి అత్యంత తక్కువగా ఉన్నాయి. సెప్టెంబరు చివరికల్లా కొంతపెరగవచ్చని అయితే ఈ గడువును పెంచాల్సిన అవసరం ఉందని కొందరు బ్యాంకర్లు చెపుతున్నారు. రెండువేల నోట్లకు బదులుగా మార్పిడి చేసుకునేవారికి చిన్న డినామినేషన్ నోట్లు అందుబాటులో ఉన్నాయని, ఆర్బీఐ ప్రకటించింది. ఆర్బీఐ ఇందుకోసం ఐసిఆర్ఆర్ వ్యవస్థనుప్రవేశపెట్టి బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యతను పెంచింది. కేవలం ఈ రెండువేల నోట్ల మార్పిడికోసమే ఐసిఆర్ఆర్‌ను మరింత విస్తృతంచేసినట్లు తేలింది.

# వ్యక్తి పొట్టలో 100 రకాల వస్తువులు

**చండీగఢ్, సెప్టెంబరు 29:** రెండేళ్లుగా కడుపు నొప్పితో బాధపడుతోన్న ఓ వ్యక్తి తాజాగా ఆసుపత్రికి వెళ్లాడు. వైద్య పరీక్షల్లో భాగంగా వైద్యులు స్కానింగ్ చేశారు. స్కానింగ్ చేస్తున్న సమయంలో సదరు వ్యక్తి కడుపులో ఉన్న వాటిని చూసి డాక్టర్లు షాక్ అయ్యారు. అనంతరం ఆపరేషన్ చేసి కడుపులో ఉన్న ఇయర్‌ఫోన్స్, తాళం, తాళం చెవి, బోల్టులు, నట్లు, వాచర్లు, తదితర వస్తువులను వైద్యులు శాస్త్ర చికిత్స చేసిన తొలగించారు. వివరాల్లోకి వెళితే, పంజాబ్‌లోని మోగా జిల్లా మోగాకు చెందిన 40 యేళ్ల వ్యక్తి కొన్నేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు.



మానసిక స్థితి సరిగ్గా లేని ఆ వ్యక్తి గత రెండేళ్లుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో రెండు రోజులుగా కడుపు నొప్పితో పాటు వాంతులు, తీవ్రమైన జ్వరం తోడయింది. దీంతో అతను రాత్రిళ్లు నిద్రలేకుండా ఉండడంతో కుటుంబసభ్యులు మెడిసిటీ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

# 28వ విడత ఎన్నికల బాండ్ల జారీ - అక్టోబరు 4నుంచి 13వరకూ బాండ్ల సేల్




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో కేంద్ర ప్రభుత్వం మరోసారి ఎన్నికల బాండ్లను విడుదలచేసేందుకు నిర్ణయించింది. ఇప్పటికి 27సార్లు ఎన్నికల బాండ్లను విడుదలచేసిన కేంద్రం 28వ సారి కూడా విడుదలచేస్తోంది. అక్టోబరు నాల్గవ తేదీనుంచి 13వ తేదీవరకూ ఎన్నికల బాండ్లను విక్రయిస్తోంది. అధీకృత బ్యాంకు భారతీయ స్టేట్‌బ్యాంకు ఈ బాండ్లను జారీచేస్తుంది. మొదటిసారిగా ఈ బాండ్లను 2018 జనవరిలో విడుదలచేసింది. ఎన్నికల విరాళాలను క్రమబద్ధీకరించి ఆ వ్యవస్థనుప్రక్షాళనచేసేక్రమంలోనే అధికారంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల బాండ్ల జారీ ప్రక్రియను చేపట్టింది. ఇప్పటికి ప్రభుత్వం ఎస్‌బి ఐ ద్వారా 26 విడతలుగా ఎన్నికల బాండ్లను జారీచేసింది. ఎంతమొత్తం బాండ్లరూపంలో రాబడులు వచ్చాయన్నది మాత్రం గోప్యంగానే ఉంచారు. ఈ బాండ్ల జారీలో కొనుగోలుచేసిన వ్యక్తులు, సంస్థలపేర్లుమాత్రం గోప్యంగానే ఉంటాయని కేంద్రం భరోసా ఇస్తోంది. సహజంగానే పారిశ్రామికరంగాలనుంచే ఎక్కువగా రాజకీయ పార్టీలకు విరాళాలరూపంలో అందుతుంటాయి. అందులోనూ అధికారంలో ఉన్న పార్టీకయితే మరింతగా విరాళాలు అందుతాయి. వీటిని హేతుబద్ధీకరించి పారదర్శకతను పెంచేందుకుగాను నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల బాండ్లతను జారీచేస్తోంది.



# ఆజాద్‌పూర్ మండీలో భారీ అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** ఆసియాలోనే అతిపెద్ద కూరగాయల మార్కెట్‌గా ఉన్న ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. మార్కెట్‌లో ఉన్న ఒకషెడ్డు పూర్తిగా దగ్ధం అవుతుండటం కనిపించింది. మొత్తం 11 అగ్నిమాపక శకటాలు ప్రమాదస్థలానికి వచ్చాయి. అయితే మంటల్లో ప్రాణహాని కానీ, తీవ్ర గాయాలు పాలయినట్లుకానీ సమాచారం వెల్లడికాలేదు. ప్రస్తుతం ఎగిసిపడుతున్న మంటలను ఆర్పివేసేందుకు ఫైర్ సిబ్బంది కృషిచేస్తున్నారు. టమోటాలు విక్రయించే షాపువెనుక పెద్ద ఎత్తున పేరుకునిపోయి ఉన్న చెత్తనుంచి ఈ మంటలు వ్యాపించాయని, అక్కడినుంచే మార్కెట్‌లోని షెడ్డు దగ్ధం అయిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. ప్రమాదంలో ఆస్తినష్టం ఎంతమేర ఉంటుందనేది ఎవ్వరికీ అంతుబట్టడంలేదు.

# మహిళా బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్రవేసారు. పార్లమెంటు ఉభయసభల్లో మెజార్టీ సభ్యుల మద్దతుతో ఆమోదం పొందిన ఈ బిల్లు ఇక చట్టరూపంలోకి వస్తున్నంది. కొత్త చట్టం ప్రకారంచూస్తే 33 శాతం మహిళలకు రిజర్వేషన్లులోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో విధిగా కల్పించాల్సి ఉంటుంది. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ అంతకుముందు ఈ బిల్లును సంతకం చేసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభిప్రాయం, ఆమోదం కోసం పంపించారు. రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభ సుమారు ఏకగ్రీవంగానే ఆమోదించింది. ఇద్దరు మజ్లిస్ సభ్యులు మాత్రమే ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఇక రాజ్యసభలో అయితే ఒక్కరు కూడా ఈ బిల్లును వ్యతిరేకించలేదు. వచ్చే జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఈ బిల్లు చట్టరూపంలో అమలుకు వస్తుందని కేంద్రం ప్రకటించింది. అంతేకాకుండా నియోజకవర్గాలవారీగా ఈ బిల్లుఆధారంగా మహిళా కోటా ఎంపికపై కసరత్తులుచేస్తారు. ఈ బిల్లుపై ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళల క్రియాశీలపాత్రలేకుండా అభివృద్ధిని సాధించలేమని పేర్కొన్నారు. మహిళల పాత్రలేకుండా సమ్మిళిత సమాజం ఉండదని, ప్రజాస్వామ్య పునరేకీకరణ అసాధ్యమని అన్నారు. దీన్‌దయాల్ ఉపాధ్యాయ విగ్రహాన్ని ఆవిష్కరించిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ ఈ బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడం అంటే ప్రజాస్వామ్య విజయమని, పార్టీ సిద్ధాంతాల విజయమని పేర్కొన్నారు.

# భారత్‌లో అఫ్గాన్ ఎంబసీని మూసేస్తున్నారా: కేంద్రానికి మెసేజ్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** భారత్‌లో తమ దౌత్య కార్యకలాపాలను మూసివేస్తున్నట్లు అఫ్గానిస్థాన్ ఎంబసీ పేరుతో కేంద్ర ప్రభుత్వానికి తాజాగా ఓ సందేశం వచ్చింది. రాబోయే రెండు రోజుల్లో తమ కార్యాలయాన్ని మూసివేయాలని నిర్ణయించినట్లు భారత విదేశాంగ శాఖకు ఢిల్లీలోని అఫ్గాన్ ఎంబసీ సమాచారం పంపినట్లు తెలిసింది. దీంతో కేంద్రం ఆ సందేశాన్ని సునిశితంగా



పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి.' ఎంబసీ పేరుతో వచ్చిన ఆ సమాచారం కచ్చితమైనదేనా? అందులో ఉన్న సందేశం వాస్తవమేనా? అన్నదాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. గత కొన్ని నెలలుగా అఫ్గాన్ రాయబారి భారత్‌లో లేరు. ఢిల్లీలోని అఫ్గాన్ దౌత్యవేత్తలు కూడా వరుసగా ఇతర దేశాలకు వెళ్లి అక్కడ ఆశ్రయం పొందుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎంబసీ సిబ్బంది మధ్య అంతర్గత విభేదాలు చోటు చేసుకునక్నట్లు కథనాలు వచ్చాయి' అని సదరు వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌లోని అఫ్గాన్ ఎంబసీ హెడ్ అంబాసిడ్ ఫరీద్ మమున్‌జే ప్రస్తుతం లండన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈయనను గత అష్రాఫ్ ఘనీ ప్రభుత్వం నియమించింది. 2021 ఆగస్టులో అఫ్గాన్‌లో తాలిబన్ల ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కూడా ఫరీద్, ఢిల్లీకి రాయబారిగా కొనసాగుతున్నారు. అయితే ఈ యేడాది ఏప్రిల్-మే నెలలో ఎంబసీలో అధికారం కోసం అంతర్గత కుమ్ములాటలు మొదలయ్యాయి. ఢిల్లీలోని అఫ్గాన్ ఎంబసీ హెడ్‌గా ఫరీద్ స్థానంలో ఇంఛార్జ్‌గా ఖాదిర్ షాను తాలిబన్ నియమించిందవి. ఈయన 2020 నుంచి ఎంబసీలో ట్రేడ్ కౌన్సిలర్‌గా ఉన్నారు. తన నియామకాన్ని తెలియచేస్తూ ఈ యేడాది ఏప్రిల్‌లో ఖాదిర్, భారత విదేశాంగ శాఖకు లేఖ రాశారు. దీంతో ఈ వివాదం మొదలైంది. అయితే కొన్ని రోజుల తర్వాత దౌత్య కార్యాలయం దీనిపై ఓ ప్రకటన చేసింది. ఎంబసీ నాయకత్వంలో ఎలాంటి మార్పు జరగలేదని ప్రకటించింది.

# సమ్మతి వయసును 16కు తగ్గించడం శ్రేయస్కరం కాదు కేంద్రానికి లాకమిషన్ సిఫారసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** బాల్యవివాహాలు, పిల్లలపై జరిగే లైంగికనేరాలనుంచి రక్షణగా నిలిచే పోక్సో చట్టం పరిధిలోశృంగారానికి సమ్మతి వయసును 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించడం మంచి సాంప్రదాయం కాదని లాకమిషన్ భావిస్తోంది. పోక్సో చట్టంపరిధిలో ఈసమ్మతి వయసును తగ్గించవద్దని కేంద్రానికి లాకమిషన్ సిఫారసు చేసింది. 16 లేదా 18 సంవత్సరాల మధ్య వయసు ఉన్న పిల్లలనుంచి మౌనం ఆమోదం ఉన్న సందర్భాల్లో పరిస్థితిని సరి దిద్దేందుకు చట్టంలో సవరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని ప్యానెల్ వెల్లడించింది.

ఈ విషయాల్లో మార్గదర్శక న్యాయవం ఇచక్షణ వర్తించవచ్చని సూచించింది. గత ఏడాదిచివరిలోనే భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పోక్సో చట్టం కింద సమ్మతి వయసుపట్ల పెరుగుతున్న ఆందోళనలను పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న బాలల రక్షణ చట్టాలు, వివిధ తీర్పులను జాగ్రత్తగా సమీక్షించిన తర్వాత మన సమాజాన్ని పీడిస్తున్న పిల్లల దుర్వినియోగం, పిల్లల అక్రమ రవాణా పిల్లల వ్యభిచారం వంటి అనారోగ్యాలను పరిగణనలోనికి తీసుకున్న తర్వాత కమిషన్ పోక్సో చట్టంప్రకారం ఇప్పటికే ఉన్న సమక్మతి వయసుతో టింకరింగ్ చేయ కూడదని లాకమిషన్ సూచించింది.

కర్ణాటక హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగాపనిచేసిన జస్టిస్ రీతూ రాజ్ అవస్థి ఆధ్వర్యంలోని కమిటీ 16 నెఉంచి 18 ఏళ్లమధ్యవసున్నవారికి సంబం ధించిన కేసుల్లో ఇచ్చిన అన్ని అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోనికి తీసుకున్నట్లు తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ

నెం.ఏ.ఇ.ఇ/13/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 22.09.2023

కడప జిల్లాలోని రాజంపేట డివిజన్ నందు వివిధ మండలాలలో D.M.F. Programme క్రింద 1 అభివృద్ధి పని కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ: రూ.12.00 లక్షలు. టెండర్లు స్వీకరణకు చివరి తేది: 11.10.2023, సా.4 గం. వరకు. వివరాలను www.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్: 9100122359.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, RWS&S డివిజను, రాజంపేట.

DIPR.No. 11099/CL/Advt/1/1/2022-23 తేది: 29.09.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నిట్ నం.45 & 48 to 50/TO/DB/KDP/2023-24 తేది: 21.09.2023

కడప (R&B) డివిజన్‌లో పనుల నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ కోరబడుతోంది. 4 పనుల కొరకు మొత్తం అంచనా ధర : రూ. 18.95 లక్షలు. బిడ్డర్లు టెండర్ షెడ్యూల్‌ను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నుండి 27.09.2023 మ.3.00గం. ఆపై 04.10.2023 మ.3.00గం.కు. డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ, సమయం : 4.10.2023 మ.3.30గం. వరకు. ఫోన్ నం. 9440818071.

DIPR.No. 11086/CL/Advt/1/1/2022-23 తేది: 29.09.2023 సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B),కడప.

STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED
3rd Floor, Door No. 5-9-15, opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Telangana- 500063
Contact No. 040-23295940, Email id: stars.mpcsl@mcsl.in (Regd. No. - MSCS/CR/940/2014)

NOTICE

This is to inform all the members that in compliance with provisions of Section 45 of The Multi-State Co- operative Societies Act, 2002, Rules & Schedule made there-under, the Society is conducting elections as per schedule below to elect 09 members as new Board of Directors of the Society :

1. Last Date, Time & Place of Filing Nominations: 16/10/2023 (Monday) from 10:30 AM to 2:00 PM at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Telangana-500063.
2. Date and Time of Scrutiny and Publication of List of Nominations: 16/10/2023 (Monday), 3:00 PM to 4:00 PM
3. Last date, Time of withdrawal of Nominations: 17/10/2023 (Tuesday)from 10:30 AM to 12:00 Noon
4. Date of declaration of list of final valid nominations: 17/10/2023 (Tuesday), 12:30 PM
5. Date, Time & Place of Voting: 28/11/2023 (Tuesday) from 8:00 AM to 6:00 PM at the venues mentioned below.
6. Date and place of counting & declaration of results: 02/12/2023 (Saturday) from 10:00 AM at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Telangana-500063

| S.No | Place of Election | Address |
|---|---|---|
| 1 | Ahmedabad | 301, 302 3rd Floor Rajlaxmi Plaza, NR Hajipura Garden, Ahmedabad, Gujarat-380004 |
| 2 | Andaman | Sri Jagadeeswara Sangam, Boddapadu Haddo Ward No-1, Jetty Road, Port Blair, Andaman and Nicobar-744103 |
| 3 | Bengalore | 4th Cross 5th Main Bettachambers, Upstair Canara Bank, Near Srinivasa Kalyana Mantapa, Chamarajpet, Bengalore, Karnataka-560018 |
| 4 | Bhopal | 1st Floor, Sahara India Kunj, Bhopal, Madhya Pradesh-462011 |
| 5 | Bikaner | Near Champaram Jewellers, Bikaner, Rajasthan-334001 |
| 6 | Chennai | No. 42, Gee Gee Complex, Opp. Annasalai HPO, Annasalai, Chennai, Tamil Nadu-600002 |
| 7 | Daman | The Blue Moon Devka Beach Road, Opp. Mirasal Water Park, Kadaiya Bhimpore Nanai, Daman, Daman & Diu (U.T.)-396210 |
| 8 | Goa | 3rd Floor, Kamath Commercial Complex, Old Railway Station Road, Margoa, South Goa, Goa-403601 |
| 9 | Hyderabad | D No. 5-9-15, Sahara Manzil, 2nd Floor, Opp. Secretariat, Saifabad, Hyderabad, Telangana-500063 |
| 10 | Indore | 792, Kartar Kripa Building, Indore, Khati Wala Tank, Indore, Madhya Pradesh-452001 |
| 11 | Jabalpur | Shri Kutch Gurjar Kshatriya Samaj B, Nagpur Road Near Mandan Mahal Circle, Jabalpur, Madhya Pradesh-482001 |
| 12 | Jaipur | 3rd Floor,102 Above Bank of BOB, Opp. Pinjara Pole Gosala Tonk Road, Sanganer, Jaipur, Rajasthan-302011 |
| 13 | Jodhpur | Sahara India, Plot No. 11, Balaji Nagar, Near Kanhaiya Gau Shala Pal Road, Jodhpur, Rajasthan-342008 |
| 14 | Mumbai | Flat No. 110-11, Building No. 2A, Apna Ghar Cooperative Society, Opp. Ginger Hotel Teli Gali, Andheri (East), Mumbai, Maharashtra-40006 |
| 15 | Puducherry | Chakali, Kalyan Mandapam, Dhobi Street, Yanam, Puducherry-533463 |
| 16 | Raipur | Aviral Complex, 1st Floor, Raipura Chowk, Ring Road No. 2, Raipur, Chhattisgarh-492013 |
| 17 | Rajkot | Shivalik-3, 1st Floor, Behind SBI, Pushkardham, Main Road, Rajkot, Gujrat -360005 |
| 18 | Vijayawada | D No. 52-1/1-1/B, 3rd Floor, Sri Surya Premier, Veterinary Colony, Gunadala, Vijayawada, Krishna, Andhra Pradesh-520008 |

Please note the following :
1. At the time and place of election, voters are requested to bring their photo-ID card with them as per the government norms.
2. Nomination papers are available at the Sectors/Regional Offices, Registered Office of the Society.
3. List of members who are eligible to vote are available at Registered Office and all election centres.
4. List of valid candidates shall be published in the Registered Office of the Society.

For and on behalf of
Stars Multipurpose Co-operative Society Limited
S/d
Returning Officer

Date: 28/09/2023
Place: Hyderabad

# తిరుపతి జిల్లాను పలకరించిన ఈశాన్య రుతుపవనాలు

## నిధుల లేమితో అభివృద్ధి శూన్యం

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో ఈశాన్య రుతుపవనాలు శుక్రవారం పలకరించాయి.ఈ ప్రాంతాల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల మూడు నెలల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయి.ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి సమృద్ధిగా వర్షాలు కురుసాయి. అక్టోబర్ మాసంలో 229మిమి.ల సాధారణ వర్షపాతం కురుస్తుంది.ఓ వైపు రుతుపవనాలు మరో వైపు అల్పపీడనాల వల్ల వర్షాలు ప్రారంభమయ్యాయి. అయితే మున్సిపల్ పరిధిలో నిధులు లేమితో కనీసం రోడ్డుమీద తట్టడుమట్టి పోసే పరిస్థితి లేదు. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ఏ వీధి చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లు మారింది.ఓ వైపు రోడ్లు బురదమయం కాగా పట్టణంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఓ వైపు డెంగీ జ్వరాలు భయ భ్రాంతుల్ని చేస్తున్నాయి. ప్రధాన రోడ్లు సింగారించారు, కానీ వీదుల్లోనిరోడ్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.రోడ్లు జారుడు బండల్లా మారింది. కాలుమోపటానికి కూడా వీలు లేని దుస్థితి.

**శాఖల మధ్య సమన్వయ లోపం:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం ప్రజలకు శాపంగా మారింది.వర్షాకాలం సీజనల్ వ్యాధులు ఓ వైపు. వర్షపు నీటితో సమస్యలు మరో వైపు. దాంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అయితే పరిపాలనలో సమన్వయంతో పని చేయాల్సిన ప్రభుత్వ శాఖలు ఎవరికి వారు అనటంతో జనం తల్లడిల్లుతున్నారు.



వర్షానికి అధ్వాన్నంగా మారిన రోడ్లు

శుక్రవారం జోరున వర్షం కురిసింది. దాంతో వీధులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు మోకాలు లోతుతో నిండుకున్నాయి. కొన్ని చోట్ల ఆర్‌అండ్‌బి రోడ్డు నిర్మించింది. కానీ మురుగునీటి కాలువల్లేదు. కురిసిన వర్షం నీరు రోడ్డు మీదనే నిలిచింది. ఇక కొన్ని ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు పూర్తిగా కాలం నాటివి. అవి నేటి అవసరాల్ని తీర్చలేకుంది. సినిమావీధి, జయ రామారావు వీధిలో రోడ్ల మీద రోడ్లు వేశారు. కానీ కాలువల ఎత్తు పెంచలేదు. దాంతో వర్షం కురిస్తే ఎక్కడ కాలువలో ఎక్కడ రోడ్డో? తెలియని దుస్థితి చోటు చేసుకుంది. జయరామారావు వీధిలో పరిస్థితి దయనీయంగా మారింది.

**కొత్త కాలనీల్లో పరిస్థితి దయనీయం:** మున్సిపల్ కేంద్రంగా ఉన్న ఈ మున్సిపాలిటీలో పట్టణంలో 18వేలు పైగా అసెస్‌మెంట్లున్నాయి. ఇవి కాక శివారు ప్రాంతాల్లో కొత్త కాలనీలు వెలిశాయి. మున్సిపల్ పరిధిలో అన్ ఆథరైజ్ లే అవుట్లు వెలిశాయి. ఇవి కాకుండా పట్టణానికి చెందిన లబ్ధిదారులకు 2008లో ఏడు వేల ఇంటి స్థలాల్ని రాజీవ్‌నగరను ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం 6వేల ఇళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇవన్నీ శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోనే వస్తాయి. అయితే ఇక్కడ వెసులుబాట్లు సదుపాయాల కల్పనలో వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఏదైనా సమస్య వచ్చినపుడు పరిష్కారానికి మున్సిపాలిటీ 'తలలు పట్టుకోవాల్సిన దుస్థితి' చోటు చేసుకుంది.ఇక దక్షిణకైలాస్‌నగర్‌లో నివాసముంటున్న వారి దుస్థితి తెలియనంకాదు. ఇక్కడి ప్రజల దుస్థితిని పట్టించుకునే వారులేరు. ఇక నగరివీధి, జయరామారావు వీధి, కుమారస్వామిమిట్ట ప్రాంతాలు జలమయం అయ్యాయి.

**అవగాహన లేని పనులతో...**

శ్రీకాళహస్తి మున్సిపాలిటీ లోని పలు నిర్మాణాలు వివాదాస్పదంగా మారాయి. నిర్మాణాల్ని జాగ్రత్తగా పరిశీలించాల్సిన పట్టణ ప్రణాళికా విభాగం మున్సిపల్ కార్యాలయంలోని నాలుగు గోడలకే పరిమితమైంది. సక్రాత్మ పట్టణంలోని పలు వివాదాల్ని పరిశీలించి సూచించిన సమస్యల్ని కూడా పట్టణ ప్రణాళికా విభాగం పరిష్కరించకపోగా తరువాత ఏమైందో కూడా కమిషనర్‌కు నివేదిక ఇవ్వని దుస్థితిలో ఈ విభాగం కొట్టుమిట్టాడుతుండటంతో ప్రభుత్వంలో ప్రగతి ఎలా ఉందో తెలుస్తుంది.పట్టణంలో అక్రమ నిర్మాణాలు విచ్చల విడిగా సాగుతున్నాయి. కాని పట్టణ ప్రణాళిక విభాగం మాత్రం పట్టించుకోదు.పట్టణంలో బహుళ అంతస్థుల భవనాలు యుద్ధప్రాతిపదికపై సాగుతున్నాయి. కానీ ఒక్క నిర్మాణానికి అయినా అభ్యంతరం చెప్పిన దాఖలాలు లేవంటే పర్యవేక్షణ ఎలా ఉందో అర్థమౌతుంది.ఇక పట్టణం చుట్టూ పదుల సంఖ్యలో లేఅవుట్లు వెలిశాయి. కానీ ఒక్కదానికి కూడా మున్సిపల్ అనుమతిలేదు. కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు అన్ని అనుమతులున్నట్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారినుంచి వసూళ్లచేసుకుంటూ టోపి వేస్తున్నారు.



## కోడి కత్తి కేసు విచారణ వచ్చే నెల 13కి వాయిదా

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కోడి కత్తికేసు మరోసారి వాయిదా పడింది. విశాఖపట్నంలోని ఎన్ఐఏ -ఎబిజె కోర్టులో శుక్రవారం కోడి కత్తి కేసుపై విచారణ జరగగా,న్యాయవాదుల వాదోపవాదాలను విన్న న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చేనెల 13కి వాయిదా వేసింది. విచారణ నిమిత్తం నిందితుడు జనుపల్లి శ్రీనివాసరావును పోలీసులు కోర్టుకు తీసుకొచ్చారు. ఈ కేసు విషయమై కోడి కత్తి కేసు నిందితుడు శ్రీనివాసరావు తరపు న్యాయవాది సలీం గతంలో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌కచ్చితంగా కోర్టుకుహాజరుకావాల్సిందేనన్నారు. విశాఖ ఎయిర్‌పోర్టులో ఘటన జరిగిన రోజున వైఎస్సార్‌సీపీ నాయకులపై కూడా కేసు నమోదైందని గుర్తుచేశారు. కానీ, ఆ కేసుపై కోర్టులో విచారణ జరగడం లేదని వాపోయారు.న్యాయవాదిగా వైసీపీ నాయకులపై నమోదైన కేసుపై కూడా కోర్టులో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ కోర్టుకు హాజరు కాలేని పక్షంలో ఎన్ఓసీ ఇవ్వాలనికోరారు. శ్రీనివాసరావుకు బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరిన న్యాయవాది సలీం ప్రతివాదిగా ఉన్న సీఎం జగన్ నేరుగా కోర్టుకు హాజరు కాలేకపోతే,వీడియోకాన్ఫరెన్స్ ద్వారా విచారించాలనికోర్టును అభ్యర్థించినట్లు వెల్లడించారు.



శుక్రవారం రాత్రి శ్రీవారి ఆలయంలో గరుడసేవ ఊరేగింపు

## వైభవంగా భాద్రపదమాస పౌర్ణమి వేడుక

### గరుఢవాహనంపై భక్తకోటికి కనువిందుచేసిన మలయప్పస్వామి

**తిరుమల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** భాద్రపద మాస పౌర్ణమి వేడుక శుక్రవారం రాత్రి తిరుమల కొండలపై కనువిందు చేసింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామి గరుడునిపై ఆలయ మాఢవీధుల్లో విహరిస్తూ భక్తులకు కనువిందుచేశారు.. వర్షం కారణంగా ఘటాటోపం లోపల స్వామివారు మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాల్లోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది.. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేకాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు, జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తికోటికి తెలియజెబుతున్నాడు. ఆలయ అధికారులు పర్యవేక్షించారు.



సమీక్షా సమావేశంలో తితిదే ఇవో ధర్మారెడ్డి

## తిరుమల ఘాట్‌రోడ్డులో ఆంక్షల సడలింపు: ఇఒ ధర్మారెడ్డి

### రాత్రి 10గంటల వరకు ద్విచక్రవాహనాలకు అనుమతి

**తిరుమల,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల ఘాట్‌రోడ్డులో ద్విచక్ర వాహనాల రాకపోకలపై విధించిన ఆంక్షలను తితిదే సడలించింది.. శుక్రవారం సాయంత్రం ఇక్కడి తిరుమల అన్నమయ్య భవనంలో ఇవో ధర్మారెడ్డి ఆలయ అధికారులతో సమీక్ష జరిపి ఈమేరకు వెల్లడించారు.. అలిపిరి కాలినడకన మార్గంలో చిరుత పులుల సంచారం నేపథ్యంలో భక్తుల భద్రతా దృష్ట్యా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ద్విచక్రవాహనాల రాకపోకలను తితిదే నిలిపివేసిన సంగతి విదితమే.. కాగా తితిదే అటవీశాఖతోపాటు రాష్ట్ర అటవీ శాఖ అధికారులు ఆ పాంతంలో ఆరు చిరుతలను బంధించటంతోపాటు వారం రోజులపాటు పూర్తిగా పరిశీలించిన తర్వాత ఎలాంటి ముప్పులేదని నిర్ధారించారు.దీంతో శుక్రవారం నుంచి ఘాట్‌రోడ్డులో రాత్రి 10 గంటల వరకు ద్విచక్రవాహనాలను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అక్టోబర్ 14న అంకురార్పణ, అక్టోబర్ 15 నుంచి 23 వరకు జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల సంసిద్ధతపై శాఖలవారీగా అధికారులతో ఇఒ సమీక్షించారు. దసరా సెలవుల కారణంగా రద్దీ ఎక్కువగా ఉంటుందని, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిశోర్, ఎస్‌విబిసి సిఇఒ షణ్ముఖ్‌కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, పిఆర్వో డాక్టర్ తలారి రవి, పలువురు అధికారులున్నారు.



## 22 కిలోల గంజాయి స్వాధీనం: ఏడుగురు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలం వేమగిరి బహిరంగ ప్రదేశంలో 7గురు వ్యక్తులు వద్ద గంజాయి ఉన్నట్లు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు కడియం సిఐ పివిజి తిలక్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ కేసుకు సంబంధించి డిఎస్పి కె.శ్రీనివాసు కడియం పోలీస్ స్టేషన్లో వివరాలను వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బిపాడ బంజన్ పాణిగ్రహి, కడియపులంకకు చెందిన మంగ పట్టాభి, ఇస్సా నాసి మణికంఠ, బుర్రిలంకకు చెందిన బెహరా చంద్రశేఖర్, పొట్టిలంకకు చెందిన నాగిరెడ్డి దుర్గా ప్రసాద్, వంగా శివరాం, వీరవరంకు చెందిన కొత్తపల్లి అయ్యప్ప వద్ద 22 కిలోల గంజాయితో పాటుగా ఆరు సెల్ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పర్చుకున్నట్లు సిఐ తెలిపారు. ముద్దాయిలను విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బంజన్ పాణిగ్రహి నుండి గంజాయిని కొనుక్కొని వారు సేవిస్తూ, చిన్న ప్యాకెట్లుగా చేసి ఎక్కువ రేటుకు కడియం పరిసర ప్రాంతాల్లో గంజాయి సేవించే వారికి అమ్ముతున్నట్లు వారు పోలీసులకు తెలిపారు. వీరందరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిఐ తెలిపారు.

# సంక్షేమంతోనే అభివృద్ధి సాధ్యం

## విద్యారంగ సంస్కరణల్లో ఎపి టాప్, చర్చా కార్యక్రమంలో వక్తలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు29, ప్రభాతవార్త:** అభివృద్ధి జరగాలంటే దానికి సంక్షేమం మొదటి భాగమని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఓపెన్ మైండ్స్ అనే సంస్థ శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమం-అభివృద్ధి అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించింది. ఈ సెమినార్‌కు రీసోర్స్ పర్సన్స్‌గా ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ వీసి ఆచార్య జంధ్యాల బి.జి.తిలక్ హాజరయ్యారు. ఆయన ఉదహరించారు. ఆయన ప్రజలే నా బిడ్డలుగా పరిగణించి వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చైనా, రోమ్, మిడిల్ ఈస్ట్, సౌదీ అరేబియా, ఫ్రాన్స్, అమెరికా,స్వీడన్ వంటి వంటి దేశాలు కూడా సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాయన్నారు. వాటిని అనుకరిస్తూ ఏపి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమంకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. వ్యక్తి అభ్యున్నతికి తొలి ప్రాధాన్యం ఇచ్చారన్నారు. తద్వారా




ప్రసంగిస్తున్న వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్,ఆచార్య తిలక్

మాట్లాడుతూ విజ్ఞత గల పాలకులుంటే విజయవంతమైన సంక్షేమం, అభివృద్ధి సాధ్యమౌతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమంతోనే అభివృద్ధి కనిపిస్తుందని వివరించారు. ముఖ్యంగా విద్యారంగంలో తీసుకొచ్చిన వినూత్న సంస్కరణలు రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపాయన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు చేసి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా కోట్ల రూపాయాలు ఖర్చుచేసి విద్యకు అధికప్రాధాన్యం ఇచ్చిన రాష్ట్రంగా పేరొందని చెప్పారు. విద్యపై చేసే ప్రతీ రూపాయి ఖర్చు రాను రోజుల్లో మేథోసంపత్తిని సృష్టిస్తుందని ముఖ్యమంత్రి ఆలోచనా విధానం చాలా గొప్పదన్నారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి సంక్షేమంతోనే సాధ్యమైందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రగతి కొత్తపుంతలు తొక్కుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రభుత్వం కూడా పాఠశాలల్లో, కళాశాల్లో, యూనివర్సిటీలలో ఉన్న టీచింగ్ పోస్టుల ఖాళీలను భర్తీచేయాలని సూచించారు. ఇంగ్లీష్ మీడియంతో పాటు హిందీని కూడా ప్రవేశపెట్టాలని, ప్రయివేట్ విద్యా సంస్థల పనితీరుపై సమగ్ర అధ్యయనాలు జరగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరొక వక్తగా పాల్గొన్న ఏఎన్‌యు వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఏరాష్ట్రానికైనా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు అన్నారు. సంక్షేమంతోనే అభివృద్ధి అనే అంశంపై మాట్లాడుతూ క్రీ.పూ.3వ శతాబ్దంలో మౌర్యుల పాలన సమయంలో అశోక చక్రవర్తి పాలనను సమాజం అభివృద్ధి సాధ్యమౌతుందని తలంచినట్లు వివరించారు. అభివృద్ధి అంటే పెద్ద భవనాలు, భారీ పరిశ్రమలు, విలాసవంతమైన రోడ్లుగా భావిస్తున్నారని, వ్యక్తి అభివృద్ధి లేకుంటే అవి ఉన్నాకూడా అర్థం ఉండదనే అభిప్రాయం వ్యక్తంచేశారు. దీనికి కేరళ రాష్ట్రాన్ని ఉదహరించారు. అలాగే భారతరాజ్యాంగంలోని ఆర్టికల్ 38, 41ల ప్రకారం రాష్ట్ర ప్రజలకు కనీస అవసరాలు తీర్చుతూ, వారికి తగిన సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని సీఎం జగన్ అభివృద్ధికి దిక్సూచీగా మార్చారన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరొక వక్తగా పాల్గొన్న శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ వీసి ఆచార్య ఎస్.వెంకటరావు మాట్లాడుతూ దేశంలో ఏపిలో ఉన్నన్ని సంక్షేమ పథకాలు ఏరాష్ట్రంలో లేవన్నారు. విద్య ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ విద్యకు ప్రభుత్వం చేపటడుతున్న సంక్షేమ కార్య క్రమాలను సోదాహరణంగా వివరించారు. ఏఎన్‌యు రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంబంద కార్యక్రమాల అమలు మంచి ఫలితాలను ఇస్తుందని దీనికి ఏపి విద్యార్థులు యునెస్కో నిర్వహించిన ఇంటర్నేషనల్ సదస్సులో పాల్గొని ప్రసంగించడం ఒక ఉదాహరణ అన్నారు. ఓపెన్‌మైండ్స్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించి సదస్సు లక్ష్యాలను, సంస్థ ఆశయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ కె.బి.జి తిలక్, ఏఎన్‌యు ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి, వర్సిటీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతిలో రెండు మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణానికి 50 కోట్లతో టెండర్లు

### టిటిడి చీఫ్ ఇంజినీర్ ఉత్తర్వులు జారీ

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలో రెండు మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణానికి మొదటి అడుగు పడింది. పట్టణాభివృద్ధిలో భాగంగా కీలక రోడ్లను అభివృద్ధి చేసేందుకు తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పాలకవర్గం చేసిన కృషి ఫలించింది. టిటిడి నిధులతో రెండు కీలక రోడ్లను 49.50 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు తిరుపతి చీఫ్ ఇంజనీర్ శుక్రవారం టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. తిరుపతి మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా ఆర్‌టిఒ ఆఫీసు జంక్షన్ నుంచి కరకంబాడి -రేణిగుంట శ్రీ పద్మావతి ఫ్లోర్‌మిల్లు వరకు 80 అడుగుల రోడ్డును 2.90 కిలోమీటర్ల పొడవునా అభివృద్ధి చేసేందుకు 19.50 కోట్లతో టెండర్లు పిలిచారు. అలాగే పుద్దిపట్ల జంక్షన్ నుంచి జాతీయ రహదారి మీదుగా వకులమాత ఆలయం వరకు 4 వరుసల రహదారిని 30 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచారు. 2 రోడ్ల నిర్మాణాన్ని 12 నెలల్లోగా పూర్తి చేయాలని టిటిడి ఇంజనీరింగ్ విభాగం టెండరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఆపద వేళ జక్కంపూడి ఫౌండేషన్ సేవలు - బాలికను ఆదుకున్న డాక్టర్ వైఎస్సార్ జక్కంపూడి రామ్మోహనరావు బ్లడ్ సెంటర్

**రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** ప్రాణాంతకమైన లుకేమియా వ్యాధితో బాధపడుతున్న 14 ఏళ్ల ఆలీషా ప్రవీణ పాట్నాకు చెందిన బాలికకు రాజమహేంద్రవరం దానవాయిపేటలో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ జక్కంపూడి రామ్మోహనరావు బ్లడ్ సెంటర్ నుంచి రక్తం సరఫరా చేసి బాలిక ప్రాణాలను రక్షించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. పాట్నాలోని లుకేమియా వ్యాధితో బాధపడుతున్న బాలికకు ప్రపంచంలో అత్యంత అరుదైన బ్లడ్ గ్రూప్ ఓప్లస్‌వితీ పాజిటివ్ బొంబాయి బెనెటీన్ గ్రూపునకు చెందిన రక్తం అవసరం అవ్వడంతో దేశంలో ఎక్కడా దొరక్కపోవడంతో శాంతి బ్లడ్ సర్వీస్ ఆర్గనైజర్ ద్వారా రాజమహేంద్రవరంలో ఉన్న జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ను సంప్రదించారు. తక్షణమే స్పందించిన ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ జక్కంపూడి రాజశ్రీ, జాగృతి నాగేశ్వరరావు, ట్రస్టీ పట్నాయక్ తమ దగ్గర ఉన్న ఆ బ్లడ్ గ్రూప్ రక్తాన్ని తమ వ్యక్తిగత సిబ్బందితో ఫ్లైట్ ద్వారా పాట్నాకు పంపించారు.




చంద్రబాబుపై అక్రమ కేసుల బనాయింపు, అరెస్ట్‌లను వ్యతిరేకిస్తూ నిరాహార దీక్షలు నిర్వహించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు.

## చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ 21 రోజులుగా కొనసాగుతున్న నిరాహార దీక్షలు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అక్రమంగా కేసులు నమోదు, అరెస్ట్ చేశారని నిరసిస్తూ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన నిరాహార దీక్షలు శుక్రవారానికి 21వ రోజుకు చేరుకున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ నాయకత్వంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో ప్రతి రోజూ పార్టీ శ్రేణులు తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. శుక్రవారం జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో వత్సవాయి మండలంలోని పెద్దమోదుగపల్లి, చిన్న మోదుగపల్లి గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరాహార దీక్షలు వహించారు. పార్టీ నాయకులు శ్రీరాం ధనుంజయ, నూకల కుమారరాజ, వడ్లమూడి రాంబాబు, కెవి నరసింహారావు, జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, మేకా వెంకటేశ్వర్లు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, కళ్యాణం సోదరులు, గింజుపల్లి రమేష్, వైవిఎస్ రెడ్డి, యానాల గోపీచంద్, పేరం సైదేశ్వరరావు, చావా నాగేశ్వరరావు, బొల్లా వెంకటేశ్వరరావు, చెన్న బాలకృష్ణ దీక్షలు వహించిన వారికి పార్టీ కండువాలు కప్పి దీక్షలను ప్రారంభింపజేశారు. వీరికి పలు విభాగాలకు చెందిన నాయకులు, శ్రేణులు సంఘీభావం తెలిపారు. కాగా మాజీ ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో పట్టణంలో పేదల ఆకలి తీర్చేందుకు ఏర్పాటుచేసి నిత్యం నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్ అన్నదాన మహాయజ్ఞం శుక్రవారం నాటికి 452 రోజులకు చేరుకున్నాయి. పట్టణంలో టిడిపి నాయకులు పలు కళాశాలల వద్దకు వెళ్ళి విద్యార్థినీ, విద్యార్థులకు మేముసైతం బాబు కోసం కరపత్రాలు పంపిణీచేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి విజయసాయి రెడ్డి

## మరోమారు క్లీన్ స్వీప్ లక్ష్యంగా ముందడుగు : విజయసాయి

**తిరుపతి టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లాలో 2019 లాగానే 2024 ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ, తిరుపతి లోక్ సభ స్థానాన్ని కైవసం చేసుకుని పార్టీని గెలుపించుకోవాలని వైఎస్ఆర్‌సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, దక్షిణ కోస్తా జిల్లాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి జిల్లా పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకి వచ్చిన ఆయన శుక్రవారం పట్టణంలో పార్టీ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇప్పటికే జిల్లా పరిధిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమన్వయకర్తలతో ఇప్పటికే తాడేపల్లిలో విజయసాయిరెడ్డి విడివిడిగా సమావేశమయ్యారు. అలాగే శుక్రవారం శ్రీకాళహస్తి, వెంకటగిరి, తిరుపతి, గూడూరు శాసన సభ నియోజకవర్గాల పార్టీ సమీక్ష సమావేశాలను విడివిడిగా నిర్వహించారు. ప్రధానంగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులు, సంస్థాగత నిర్మాణం, సిఎం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.



నగరిలో రిలే నిరాహారదీక్ష చేపడుతున్న గాలి భానుప్రకాష్, టీడీపీ నాయకులు

## ప్రజా క్షేత్రంలో జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారు: గాలి భానుప్రకాష్

**నగరి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వెంటనే చంద్రబాబుని విడుదల చేయాలని బాబు కోసం మేము సైతం అంటూ నగరిలో పుత్తూరు పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. శుక్రవారం మేము సైతం చంద్రబాబు వెంట ఉన్నామంటూ పుత్తూరు టీడీపీ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగ ఓటరు కార్డులు సృష్టించి ఎన్నికల్లో గెలిచేందుకు ఒక ఎత్తుగడ జరుగుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో తప్పుడు ఓట్లు చేర్పించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను 9 మార్గాల ద్వారా ఉపయోగించుకుంటూ ఓటర్ల ఐడీ కార్డులు తయారు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో మహిళలను కించపరిచే విధంగా వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇసుక, మద్యం, మైనింగ్ తదితర కుంభకోణాలతో నల్లధనాన్ని దాచిన సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక ఉగ్రవాది అని విమర్శించారు. చంద్రబాబు బుత్వరగా బయటకు రావాలని 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆయన కోరారు. రాజకీయ కక్షతోనే అరెస్టు చేసినట్టు ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని కుట్ర కుతంత్రాలు చేసే ప్రభుత్వాలు ఎన్నాళ్లో నిలబడవన్నారు. చంద్రబాబు క్షేమంగా విడుదల కావాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పుత్తూరు టీడీపీ నాయకులు ప్రెసిడెంట్ జీవరత్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్. ధనపాల్, చిత్తూరు పార్లమెంట్ బీసీసెల్ ప్రెసిడెంట్ షణ్ముగరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగ వైస్ ప్రెసిడెంట్ డి.ఎస్.గణేష్, పుత్తూరు మున్సిపాలిటీ మాజీ చైర్మన్‌లు కరుణాకరన్, యుగంధర్, మాజీ వైస్ చైర్మన్ ఆనంద్, చిత్తూరు పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ గంజిమాధవయ్య, అధికార ప్రతినిధిధనంజయలునాయుడు, టీఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ మాధవ నాయుడు, శ్రీరామ్, బాబునాయుడు, ప్రసాద్, నాయుడు, వేలు, ఈశ్వర్, రజని, నాగరత్న,డి.జి.ధనపాల్, వెంకటేష్,సుబ్రహ్మణ్యం,కేశవాచారి పాల్గొన్నారు.



దగ్గుబాటి పురందరేశ్వరిని గజమాలతో స్వాగతం పలుకుతున్న బిజెపి నాయకులు

## కమిటీలు బిజెపి విజయానికి కృషి చేయాలి

### బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు

**తిరుపతి రవాణా, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** బూత్, మండల లెవల్ కమిటీలు పటిష్టంగా పని చేసి రాష్ట్రంలో బిజేపి విజయానికి కృషి చేయాలని బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్ర బిజేపి అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో తిరుపతి చేరుకున్నారు. ఈ సందర్భంగా బిజేపి తిరుపతి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, చిత్తూరు జిల్లా బిజేపి అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, బిజేపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గుండాల గోపినాథ్ రెడ్డి, బిజేపి ధార్మిక సెల్ అధ్యక్షులు ఆకేపల్లి మునికృష్ణ యాదవ్, బిజేపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కవిత, మాజీ ఎంపి దుర్గా రామకృష్ణ, తిరుపతి జిల్లా బిజేపి నాయకులు వెంకటముని, రాటకొండ విశ్వనాథ్, శీను, తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షురాలు హోదాలో మొదటిసారి తిరుపతి చేరుకోగా బిజేపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గుండాల గోపినాథ్ రెడ్డి గజమాలతో స్వాగతం పలికారు.

# ఎన్నికల ముందు చంద్రబాబు అరెస్టు రాజకీయ కక్షే

- ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌లో ఎటువంటి అక్రమాలూ లేవు
- ఎం.ఎస్.స్వామినాథన్ మృతి ఎంతో బాధించిందని చంద్రబాబు అన్నారు
- చంద్రబాబు నాయుడుతో ములాఖత్ అనంతరం మాజీ మంత్రి నారాయణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** వ్యవసాయ రంగానికి ఎంతో సేవ చేసిన ఎం.ఎస్ స్వామినాథన్ మృతి ఎంతో బాధించిందని చంద్రబాబు అన్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్వామినాథన్ వ్యవసాయ రంగానికి , దేశానికి చేసిన సేవలను చంద్రబాబు స్మరించుకున్నారని పేర్కొన్నారు. స్వామినాథన్ కుటు ంబానికి తన సంతాపం తెలియ జేయాలని చంద్రబాబు కోరినట్లు అన్నారు. రాజమహేంద్రవరంలోని సెంట్రల్ జైలులో భువనేశ్వరి, బ్రాహ్మణితో కలిసి నారాయణ చంద్రబాబు నాయుడుతో ములాఖత్ అయ్యారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. అక్రమ అరెస్టుతో జైల్లో ఉన్నా చంద్రబాబు ఆలోచన రాష్ట్రం ప్రజలేనని, చంద్రబాబు అక్రమ కేసుతో జైల్లో ఉండటం బాధాకరమైనా జైలులో చంద్రబాబు మనోధైర్యంగా ఉన్నారన్నారు. తనకు అండగా నిలుసు ్తన్న ప్రజలకు మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు చెప్పాలని అధికార పార్టీ చేసే అక్రమాలు దౌర్జన్యాలను ప్రశ్నించాలని చంద్రబాబు చెప్పారని నారాయణ అన్నారు.చంద్రబాబు నాయుడుకు మద్దతు తెలిపేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వసు ్తన్నారన్నారు. చంద్రబాబు పర్యటనకు రాష్ట్రంలో వస్తున్న ప్రజా స్పందన చూసే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని నారాయణ అన్నారు.



రింగ్ రోడ్డు అంశంలో లోకేష్ పైనా కేసు పెట్టారని దీనిపై 41 ఏ నోటీసులు ఇస్తామని హైకోర్టుకు ఏజీ తెలిపారన్నారు. ఇది మా మొదటి విజయం రాష్ట్రంలో వైసిపి ఏం చేసు ్తందో ప్రజలందరికీ తెలుసు . టిడిపికి ప్రజల నుండి వచ్చే మద్దతును వైసిపి ఓర్చుకోలేక పోతుందని అందుకే కేసులు అరెస్టులు చేసు ్తందని నారాయణ అన్నారు. అయినా పార్టీకి రెండింతల బలం పెరుగుతోందని రాష్ట్రంలో ఏ వర్గమూ సంతోషంగా లేదని రైతులు, ఉద్యోగులు, కూలీలు, యువత అందరూ ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆరు నెలల్లో ఎన్నికలు పెట్టుకుని చంద్రబాబును అరెస్టు చేయడం రాజకీయ కక్షేనని దీనికి వైసిపికి ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈదుపుగల్లులో 40 సెంట్ల భూమిని నేను 2001లో కొన్నాను. ఇన్నర్ రింగ్ అలైన్ మెంట్ ప్లానింగ్‌లో ఆ భూమి పోయింది. ఆ భూమి పోయిందని సీఆర్డీఏ అధికారులే మాకు సమాచారం ఇచ్చారు. రూ.7 కోట ్ల విలువ చేసే నా భూమి పోతే నేనెలా ఇన్నర్ రింగ్ రోడ్డులో అవినీతికి పాల్పడతాను అని ప్రశ్నించారు. ఆరోపణలు చేసినంత మాత్రాన అవి నిజం అయిపోవు. మా బంధువులు కొన్ని భూములు కూడా ఇన్నర్ రింగ్ రోడ్డుకు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. వైసిపికి సాక్షి పత్రిక ఉందని బురద జల్లడమే తెలుసు. మాకు న్యాయస్థానాల్లో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నా. టిడిపి- జనసేన పొత్తుపైనా త్వరలో కమిటీ నియామకం అవుతుందని తెలిపారు. కమిటీ నిర్ణయాల ప్రకారం ముందుకు వెళా ్తం. చంద్రబాబు జైల్లో ఉండాల్సిన వ్యక్తి కాదు. అయినా తప్పలేదని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.



ఆశీర్వచన మండపంలో తమ్మినేని సీతారాం దంపతులు

# గిరి ప్రదక్షిణలో కాలభైరవుడు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్థం నగర విహారానికి కొండదిగి శుక్రవారం 29న వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లు కొలువైన దివ్యరథం శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరి భక్తులు అడుగు అడుగుకు శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పణలతో గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకున్నది. అలాగే ప్రతి గిరి ప్రదక్షిణకు కాలాతీతం కాకుండా కాలభైరవుడు పాల్గొనడం భక్తులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తోంది.

- శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థమై శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ కాంతిరాణా టాటా, తూర్పు జోన్ డిసిపి విశాల్ గున్ని, రూరల్ డిసిపి అజిత వేజెండ్ల, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జునరావు దంపతులు, రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు శ్రీ స్వామిఅమ్మవార్ల దర్శనార్థంఆలయానికి రాగ, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబ వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం అందచేశారు. ఆ క్రమంలో జిల్లా పోలీస్ కమీషనర్ కాంతిరాణా టాటా కొన్ని రోజుల క్రితం కొండ చరియలు విరిగిపడ్డ ప్రాంతాన్ని, ప్రసాదం కౌంటర్లు, పార్కింగ్ ప్రదేశాలు తదితర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే 2023 దసరా నవరాత్రుల సందర్భంగా చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా అన్నవరం దేవస్థానం ఈవో చంద్రశేఖర్ ఆజాద్‌ను దేవదాయ శాఖ నియమించడం జరిగినది. ఆ క్రమంలో చంద్రశేఖర్ ఆజాద్ ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబతో కలసి దేవస్థానంలో జరుగుచున్న ఏర్పాట్లను పరిశీలించి ఆలయాధికారులతో చర్చించడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి మరియు ఆలయాధికారులు పాల్గొన్నారు.

# వెంటిలేటర్‌పై ప్రజాస్వామ్యం

## రాష్ట్రవ్యాప్తంగా 17వ రోజు రిలేనిరాహార దీక్షల్లో టిడిపి శ్రేణులు

**అమరావతి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమం అరెస్టులు, అడ్డగోలు కేసులతో రాష్ట్రంలోని ప్రజాస్వామ్యాన్ని , ప్రజల హక్కులను జగన్‌రెడ్డి హత్యచేస్తున్నారని, చంద్రబాబు యువతకు ఉద్యోగాలు, మెరుగైన ఉపాధి కోసం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు కళ్ల ముందు కన్పిస్తున్నా అసలు కేంద్రాలే లేవు అంటూ కేసు పెట్టారని తెదేపా శ్రేణులు దుయ్యబట్టారు.. మరోవైపు సెంటు సేకరణ చేయలేదు, అసలు రోడ్డే లేదు అయినా అమరాతి ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణంలో అవినీతి చేశారంటూ మరో కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పిచ్చొడి చేతిలో రాయి చందంగా.. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం తయారైందని ఆవేదన వ్యక్తంచేశారు.. ఏ ముఖ్యమంత్రి అయినా తన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం కోసం పనిచేస్తే.. జగన్‌రెడినడ మాత్రం పొరుగు రాష్ట్రాల కోసం పనిచేస్తున్నారని విమర్శించారు.. ఎపి నుంచి తరిమేసిన కియా తెలంగాణలో ప్రారంభమైందని అన్నారు. ఎపి నుంచి అమర్‌రాజా బ్యాటరీస్ సంస్థ తెలంగాణలో



రూ.9వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందన్నారు. త్వరలోప్రారంభానికి సిద్ధమవుతోందని తెదేపా నేతలు వెల్లడించారు. జగన్‌రెడ్డి నాలుగేళ్లలో ఒక్కంటే ఒక్క పరిశ్రమ తీసుకురాకపోగా,ఉన్నవాటిని తరిమేయటమే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటమా? అని ప్రశ్నించారు. పరిశ్రమలు తెచ్చి , శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించాలనుకోవటమే చంద్రబాబు చేసిన నేరమా? అని నేతలు నిలదీశారు. ఈమేరకు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 17వ రోజు రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఆయా నిరసన కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నక్కా ఆనందబాబు, ఎండి షరీఫ్, కాల్వ శ్రీనివాసులు, ఎన్ఎండి ఫరూక్, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షుడు కూనరవికుమార్, బుద్దా నాగేశ్వరరావు, జ్యోతుల నవీన్, కెఎస్ జవహర్, నెట్టెం రఘురామ్, బికె పార్థసారధి, మల్లెల లింగారెడ్డి, గోల్లా నరసింహ యాదవ్, పులివర్తి నాని, మాజీ మంత్రి దేవినేని ఉమ, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలు, రాష్ట్ర, మండలస్థాయి నేతుల, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

# పవిత్రోత్సవాల ముగింపు పూజలు వారాంతపు భక్తుల తాకిడి



పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా ఆశీర్వదిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదురోజుల పాటు భక్తి భావంతో, శాస్త్రోక్తంగా,స్థానిక ఆచారం మేరకు నిర్వహించిన ప్రాయశ్చిత హోమాలు,పూజలు శుక్రవారంతో ముగిసాయి. ఉదయం నుంచి ఆలయంలో ఓ వైపు వారంతపు భక్తుల తాకిడి మరో వైపు పవిత్రోత్సవాల ముగింపు పూజలతో కిట కిట లాడింది. వేదపండితుల వేద మంత్రాలతో పునీతమైంది. ఐదు రోజుల పాటు ఆలయంలో నిర్వహించిన పూజల్లో క్రమం తప్పక ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ పాల్గొన్నారు. ఒక రోజు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి కుటుంబసభ్యులు హాజరయ్యారు. అయితే పూజలు పవిత్రోత్సవాలను దగ్గరుండి నిర్వహించాల్సిన ఇఓ మాత్రం మొక్కుబడిగా పాల్గొనటం చర్చనీయాంశంగా మారింది.పవిత్రోత్సవాలు జరిగినన్ని రోజులు పగలు ఎండ రాత్రి వానలు కురువటం గమనించదగ్గ విషయం అన్నారు.

శాస్త్రోంగా కార్యక్రమాలు:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి ఏటా పవిత్రోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. ఆలయంలో పూజా పరంగా కానీ,సేవల్లో నిత్యకార్యక్రమాల్లో ఏదైనా తెలిసి తెలియక జరిగిన తప్పిదాలకు నివృత్తిగా ప్రాయశ్చిత' పూజలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. ఉదయం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలంకార మండపంలో పవిత్రాలను తీసుకొని ఆలయంలోపల ప్రదక్షిణ జరిపారు. భక్తులు హార హార మహాదేవ అంటూ స్తుతిస్తుండగా పవిత్రాలను ఊరేగించారు. పరివార దేవతలకు పవిత్రాలను ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, వరదా గురుకుల్ సమర్పించారు. తరువాత యాగశాల వద్ద ఆలయ ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ సారధ్యంలో యాగశాలలో ఏర్పాటు చేసిన కలశాలను ఉద్వాసన చేసారు.ఆ నీటితో స్వామి అమ్మవార్లను అభిషేకించారు. తరువాత యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమాల్ని నిర్వహించారు. ఆలయంలో పని చేసే అధికారులు, వేదపండితులు, అర్చకులు, పరిచారకులు,కార్యాలయ సిబ్బంది, ధర్మకర్తల మండలి చైర్మెన్‌తో పాటు సభ్యులకు పవిత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఐదు రోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించామన్నారు. ఇక్కడ జరిగే సేవల్లో పవిత్రత ఎంతో అవసరం అన్నారు.భక్తులకు స్వామి అమ్మవార్ల వివిధ సేవలు అందించుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ కె వి సాగర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం. రమేష్‌బాబు,ఇఇ నూకారత్నం డెప్యూటి ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓ ఎకే ధనపాల్,ఎసి మల్లికార్జున్ ప్రసాద్ బోర్డు సభ్యులు జయశ్యాం రాయల్, కొండూరు సునిత, పసల సుమతి, రమాప్రభ, ఎంపి.శ్రీదేవి, చింతామణి పాండు, టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్ పెక్టర్ సుదర్శనం నాయుడు,అర్చకులు స్వామినాధన్ గురుకుల్, సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, రాజేష్ గురుకుల్, నిరంజన్ గురుకుల్, సూరి గురుకుల్అచ్చితా గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.

# దురాజ్‌పల్లిలో ప్రారంభానికి సిద్ధమైన బ్రాహ్మణ సదనం

## అక్టోబర్ 1న ప్రారంభించనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి
## బ్రాహ్మణుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తోన్న సిఎం

**హైదరాబాద్, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్ పల్లిలో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సదనం భవనం ప్రారంభానికి సిద్ధమైంది. రూ.2.50 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భవనాన్ని అక్టోబర్ 1న మంత్రి జగదీశ్ రెడ్డి ప్రారంభించనుండగా, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. సూర్యాపేట వాసి డా.ఎ.రామయ్య విరాళంగా ఇచ్చిన ఎకరా భూమిలో రెండతస్తుల భవన నిర్మాణాన్ని చేపట్టారు. 2017 ఆగస్టు 19న విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి దీనికి శంఖుస్థాపన చేశారు. సాంస్కృతిక, సామాజిక వైదిక పరమైన కార్యక్రమాలతో పాటు బ్రాహ్మణ సమాజహిత కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని వసతులతో కూడిన భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపనపల్లి గ్రామంలో రూ.12 కోట్లతో నిర్మించిన రాష్ట్రస్థాయి విప్రహిత బ్రాహ్మణ సదనంను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. సిద్దిపేట, చేర్యాలలోనూ ఇప్పటికే బ్రాహ్మణ సదన్ పథకం కింద నిర్మాణాలు పూర్తయ్యాయి. అదే విధంగా నూతనంగా ఖమ్మం పట్టణంలో రూ.75 లక్షలు, మధిరలో రూ.73 లక్షలు కేటాయించగా చేపట్టిన బ్రాహ్మణ సదనాల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

బ్రాహ్మణుల సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు రాష్ట్రంలో బ్రాహ్మణుల సర్వతోముఖాభివృద్ధికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.కెవి రమణాచారి అధ్యక్షతన 18 మంది సభ్యులతో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పరిషత్తు ద్వారా బ్రాహ్మణుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నది. వివేకానంద విదేశీ విద్యా పథకం, శ్రీరామానుజ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం, వేద పాఠశాలలకు ఆర్థిక సాయం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, తెలంగాణ బ్రాహ్మణ నిరుద్యోగ యువతకు



ప్రారంభానికి సిద్ధమైన విప్రహిత బ్రాహ్మణ సదనం భవనం

పోటీ పరీక్షలకు ఆర్థిక సాయం, విప్రహిత బ్రాహ్మణ సదనముల నిర్మాణం, సంప్రదాయ పాఠశాలలకు ఆర్థిక సహాయ పథకం, అక్షయ నిధి తదితర పథకాలతో బ్రాహ్మణుల సమగ్ర అభివద్ధికి పరిషత్ పాటుపడుతోంది. ఇప్పటి వరకు దాదాపు రూ.261 కోట్లను ఈ పథకాల కింద ప్రభుత్వం వెచ్చించింది. విప్రహిత బ్రాహ్మణ సదన భవన నిర్మాణానికి అయ్యే ఖర్చులో గరిష్టంగా 75 శాతం పరిషత్ భరిస్తుంది.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కులాలకు సమంగా ప్రాముఖ్యత ఇస్తూ సంక్షేమ పథకాలు చేపడుతూ ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తూ సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది తెలంగాణ ప్రభుత్వం.

# బిసిలకు 34 సీట్లు ఇవ్వండి

## ఢిల్లీలో వేణుగోపాల్‌ను కలిసిన కాంగ్రెస్ బిసి నేతల బృందం

**హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** సామాజిక సమతుల్యత సర్వేక్షణ ఫలితాలు ఆధారంగా సాధ్యమైనంత ఎక్కువ మంది బీసీలు పోటీ చేయడానికి అవకాశం కల్పిస్తామని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ ఇంచార్జీ కెసి వేణుగోపాల్ కాంగ్రెస్ బిసి నేతలకు హామీ ఇచ్చారు. శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ బిసి నేతల బృందం ఢిల్లీలో కెసి వేణుగోపాల్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా వారికి ఆయన హామీ ఇస్తూ టిక్కెట్లు జారీ కోసం కులసమీకరణలు, రాజకీయ అనుభవం ఇతర పార్టీల నుంచి వలసలు అన్నింటిని సమన్వయం చేస్తూ అందరికి రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. తెలంగాణ నుంచి వెళ్ళిన 40 మంది బిసి నేతలతో ఆయన సమాలోచనలు చేశారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్ అనుసరించి పార్లమెంట్‌కు రెండు చొప్పున కనీసం 34 టికెట్లు ఇవ్వాలని వారు కోరారు. కెసి వేణుగోపాల్‌తో జరిగిన సమావేశంలో తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ, పొన్నాల లక్ష్మయ్య, మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్ అలీ, కత్తి వెంకటస్వామి, పొన్నంప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మహేష్‌కుమార్‌గౌడ్, మధుయాష్కీగౌడ్, పొన్నంప్రభాకర్ తో ప్రత్యేకంగా కెసి వెణుగోపాల్ సమావేశమైనారు. అనంతరం మహారాష్ట్ర సదన్‌కు వెళ్ళి ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మానిక్‌రావ్ ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరిని కలిసి బిసిలకు టికెట్లు 34 ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చారు. జనాభాలో 56 శాతం వున్నారని వారు అధిష్ఠాన పెద్దలకు బిసి బృందం తెలిపారు.

# కల్లు గీత కార్మికుల హామీలను తక్షణమే అమలుచేయాలి

## నీరా కేఫ్ టెండర్ వేయడాన్ని విరమించుకోవాలి
## రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, నీరాకేఫ్ బిడ్డింగ్(టెండర్) వేయడాన్ని విరమించు కోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంక టేశ్వర్లు, గౌడ కల్లుగీత సంఘాల సమ న్వయకమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, గౌడ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి వంగ రాములు గౌడ్, గౌడకల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్నగౌడ్, గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టె విజయకుమార్‌గౌడ్, జైగౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బూర మల్సూర్‌గౌడ్, అఖిల భారత గౌడ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కురెళ్ల వేములయ్యగౌడ్, జైగౌడ సేన రాష్ట్రఅధ్యక్షుడు మోర్ల ఏడుకొండలుగౌడ్, శ్రీనూతన గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి రామకృష్ణగౌడ్, గౌడ జన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొన్నింటి ప్రభులింగం గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ సదానందంగౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.వెంకటనర్సయ్య, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.రమేశ్‌గౌడ్, బూడిద రమేశ్‌గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు బోయపల్లి సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నీరాకేఫ్‌ని 5 నెలలు కూడా కాకముందే పర్యాటక శాఖ 20న బిడ్డింగ్ వేయాలని కోరుతూ నోటీసు ఇవ్వడం సరైంది కాదని, వెంటనే ఉపసంహరిం చుకోవాలని సమావేశం డిమాండ్‌చేసింది. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కెటిఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గీత కార్పొరేషన్ లక్ష్యం గీత కార్మికులకు ఉపాధి కల్పించడం, ఆధునీకరణ పద్దతులు అవలంభించడం, అందుని టెండర్‌ను రద్దు చేసి టాడీ కార్పొరేషన్‌కి అప్పగించి గీత కార్మికులకు ఉపాధి మెరుగుపరిచి కృషి చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. 2023-24 బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.30కోట్లు వెంటనే విడుదల చేయాలని, నక్లెస్‌రోడ్డులో నీరా కేఫ్ బిడ్డింగ్‌ని నిలిపివేసి టాడీకార్పొరేషన్ ద్వారా నిర్వహించి నీరా, తాటి ఉత్పత్తుల పరిశ్రమలను ప్రతి జిల్లాల్లో నెల కొల్పాలని, కల్లుగీత కార్మికులందరికి ద్విచక్రవాహనాలు ఇవ్వాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని ఉన్న 560 జీవోను అమలు చేయాలని, లేదా ఖరీదు చేసి ఇవ్వా లని, వేతన గీత కార్మికులకు అసోసియేట్ మెంబర్‌షిప్ ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, గీత పారిశ్రామిక సహకార సంఘాలకు, కొత్తగా సొసైటీలు ఏర్పా టు చేసుకున్న గౌడ ఔత్సాహికులకు నీరా, బెల్లం తదితర ఉత్పత్తులు తయారు చేయడానికి రూ.10లక్షల చొప్పున ఇవ్వాలని, గీత కార్మికులకు ఇస్తున్న వృత్తి పెన్షన్ రూ.5వేలకు పెంచాలని, ఎలాంటి షరతులు విధించ కూడదని, ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్దరించాలని, సంక్షేమ పథకాలు వారికి వర్తింపచేయాలని, తాటి, ఈతచెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టం తీసుకురావాలని సమావేశం తీర్మానించింది.



తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న మేకపోతుల వెంకటరమణ, బాలగౌని బాలరాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్, అంబాల నారాయణగౌడ్, ఎలికట్టె విజయకుమార్‌గౌడ్ తదితరులు

# ప్రధాని పర్యటనకు అన్ని శాఖలు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేయండి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి అక్టోబరు 3వ తేదిన నిజామాబాద్‌లో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. రామగుండం ఎన్‌టిపిసి 800 మెగావాట్ల ప్రాజెక్టును ప్రధాని ప్రారంభించనున్నారని తెలిపారు. బ్లూబుక్ ప్రకారం తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అదేవిధంగా అగ్నిమాపక, ఆరోగ్య, విద్యుత్, రోడ్లు భవనాలు తదితర శాఖలు కూడా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిజామాబాద్, గిరిరాజ్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభకు నిజామాబాద్ కలెక్టర్, సిపి సమన్వయంతో ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిజిపి అంజనీకుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్‌శర్మ, అదనపు డిజి స్వాతి లక్రా, జిఏడి కార్యదర్శి శేషాద్రి, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, అగ్నిమాపక శాఖ డిజి నాగిరెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్, కమిషనర్ అశోక్‌రెడ్డి, పోలీసు, ఎన్‌టిపిసి, బిఎస్ఎన్ఎల్, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వాహణపై ఎస్పిలు, కమిషనర్లతో డిజిపి విడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, సెప్టెంబరు 29: ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలు, కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర పర్యటన నేపథ్యంలో పోలీసు శాఖ సన్న ద్ధతపై డిజిపి అంజనీ కుమార్ శుక్రవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్పిలు, పోలీసు కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహ ణకు తీసుకోవాల్సిన చర్యలు, శాంతి భద్రతల పర్యవేక్షణ, గొడవలు లేకుండా చూడడం,
ఎన్నికలకు సంబంధించి గతంలో గొడవలకు పాల్పడవారిపై నిఘా వంటి అం శాలపై డిజిపి అంజనీ కుమార్ ఎస్పిలు, పోలీసు కమిషనర్లకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల వేళ ఎక్కడా నిర్లిప్తంగా వుండరాదని ఈ సందర్భంగా ఆయన అధికారుల ను ఆదేశించారు.

# ఎల్ఐసిలో ముగిసిన హిందీ భాష పక్షోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ అధికారిక భాషా విభాగం సూచనల మేరకు హైదరాబాద్ ఎల్ఐసీ రీజనల్ కార్యాలయంలో హిందీ పక్షం నిర్వహించారు. ఈ నెల 14వ తేదీ నుండి 29వ తేదీ వరకూ ఈ కార్యక్రమాన్ని జరిపారు. హిందీ దివస్ సందర్భంగా హిందీ పక్షాన్ని 15 రోజుల క్రితం ప్రారంభించారు. ఎల్ఐసీ ఉద్యోగులందరూ అధికారిక భాష ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ పక్షం రోజులు వివిధ చోట్ల బ్యానర్లు, హిందీ నినాదాలు, డిజిటల్ బ్యానర్లను ఏర్పాటు చేశారు. అలాగే హిందీ వ్యాస రచన, సృజనాత్మక హిందీ రైటింగ్, డిక్షనేషన్, అనువాదాలు, అనీతాక్షరి, హిందీ ప్రశ్న వేదిక పోటీలు నిర్వహించారు. హిందీ పక్షం ముగింపు కార్యాక్రమంలో రీజినల్ మేనేజర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# వన్డేవరల్డ్‌కప్‌తో ఆర్థికవ్యవస్థకు 13వేల కోట్ల రాబడి




న్యూఢిల్లీ: భారత్‌లో అక్టోబరు ఐదునుంచి ప్రపంచకప్ ప్రారంభం అవుతుంటే ఈ మెగా టోర్నీ నిర్వహణ వల్ల భారత క్రికెట్‌మండలికి నష్టం వస్తుంటే భారత్‌లోని టోర్నీ మార్కెట్‌కు మాత్రం వేలకోట్లు లాభం వస్తోందని తెలుస్తోంది. వన్డే వరల్డ్‌కప్ 2023కి ఆతిథ్యంకోసం సుమారు రెండువేల కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఇందులో రూ.1500 కోట్లను బిసిసిఐ భరిస్తుంది. హోస్టింగ్ ఫీజురూపంలోరూ.200 కోట్లనుసైతం బిసిసిఐ ఐసిసికి చెల్లిస్తుంది. అంతేకాకుండా భారత ప్రభుత్వానికిరూ.936 కోట్ల రూపాయలు పన్నులురూపంలో చెల్లించాలి. టికెట్లఅమ్మకాలు, ప్రసార హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు తదితరరూపాల్లో బిసిసిఐకి ఆదాయం సమకూరుతుంది. అయినా బిసిసిఐకి భారీగానే నష్టం వాటిల్లనుంది. వరల్డ్‌కప్ నిర్వహణద్వారా బోర్డుకువచ్చే నష్టం రూ.955 కోట్లు అని అంచనా. దీనితో పన్ను మినహాయించాలని బిసిసిఐ ప్రభుత్వాన్ని కోరనున్నది. ప్రపంచకప్ ద్వారా భారత ఆర్థికవ్యవస్థకు రూ.13, 500 కోట్లు ప్రయోజనం కలుగుతుందని బిక్యూప్రైమ్ రిపోర్ట్ నివేదిక విడుదలచేసింది. మ్యాచ్‌లుచూసేందుకు విదేశాలనుంచి కూడా ఫ్యాన్స్ వస్తున్నారు. విమాన టికెట్లు, హోటల్‌గదులు, క్రికెట్ మ్యాచ్‌ల టికెట్లు రూపంలో భారీ ఆదాయం వస్తోంది. విమానయానం, ఆతిథ్యరంగాలకు భలే గిరాకీ ఏర్పడింది. వీటన్నింటివల్ల భారత ఆర్థిక వ్యవస్థకు 13,500 కోట్లు లాభం కలుగుతుందని అంచనా.

భారత్‌లో పర్యాటకంపైనే 5705 కోట్లవరకూ విదేశీ ఫ్యాన్స్‌నుంచి రాబడులు అందుతాయని అంచనా. 2015లోప్రపంచకప్‌కి ఆస్ట్రేలియా న్యూజిలాండ్‌లు ఆతిథ్యం ఇస్తే ఆదేశాల ఆర్థికవ్యవస్థకు 347 మిలియన్ డాలర్లమేర లబ్ధికలిగింది. 2019లో ఆతిథ్యం ఇచ్చిన ఇంగ్లండ్ మార్కెట్‌కు 447.8 మిలియన్ డాలర్ల లబ్ధిచేకూరింది. మార్కెట్‌కు ఏకంగా 1.6 బిలియన్ డాలర్లమేర ప్రయోజనం ఉందని అంచనావేసింది.



## ఆసియా క్రీడలకు బయలుదేరిన క్రికెట్‌టీమ్

**హ్యాంగ్జౌ:** చైనాలోని హ్యాంగ్జౌనగరంలో జరకుగుతున్న ఆసియా క్రీడల్లో పురుషుల క్రికెట్ జట్టు రెడీ అవుతోంది. రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలోని భారత పురుషుల క్రికెట్‌జట్టు చైనాలోని హ్యాంగ్జౌ నగరానికి చేరుకుంది. ఇప్పటికే ఈ క్రీడల్లో హర్మన్‌ప్రీత్‌కౌర్ ఆధ్వర్యంలోని మహిళల జట్టు గోల్డ్‌సాధించింది. ఇతర క్రీడల్లోకూడా భారీ క్రీడాకారులు పతకాలనుసాధిస్తున్నారు. ఆసియా క్రీడల్లో చాలా ఏళ్ల తర్వాత క్రికెట్‌ను మళ్లీచేర్చారు. మహిళల జట్టు పూర్తిస్థాయి జట్టును పంపిచ్చడంతో ఆ జట్టు గోల్డ్ కొట్టింది. ఇక గైక్వాడ్ ఆధ్వర్యంలోని ద్వితీయశ్రేణి జట్టును బిసిసిఐ ఏసియన్‌గేమ్స్‌కనఓసం ఎంపిక చేసింది. జాతీయ క్రికెట్ అకాడమీ చీఫ్ వివిఎస్ లక్ష్మణ్ ఈ జట్టుకు హెడ్‌కోచ్‌గా ఉన్నాడు. ఐసిసి ర్యాంకింగ్స్‌తో ఈటోర్నీలో భారత జట్టు నేరుగా క్వార్టర్స్‌కు అర్హత సాధించింది. భారత్‌తోపాటు పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లు కూడా క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరాయి. గ్రూప్‌దశ మ్యాచ్‌లు అక్టోబరు రెండుతో ముగుస్తాయి. భారత్ తన తొలిమ్యాచ్‌ను అక్టోబరు 3న ఆడనుంది. ప్రత్యర్థి ఎవరనేది ఇంకా డిసైడ్‌కాలేదు. టి20 ఫార్మాట్‌లో పోరు జరుగుతుంది. ఈమ్యాచ్ గెలిస్తే భారత్ సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. అక్టోబరు ఆరున సెమీఫైనల్, ఫైనల్‌మ్యాచ్ అక్టోబరు ఏడున జరుగుతుంది. ఈమ్యాచ్ గెలిచిన జట్టు స్వర్ణపతకం సాధిస్తుంది. రన్నరప్ టీమ్‌కు రజతపతకం దక్కుతుంది. మూడోప్లేస్‌కోసం జరిగే మ్యాచ్‌లో విజేతగా నిలిచిన జట్టుకు కాంస్యపతకం లభిస్తుంది. జట్టులో రుతురాజ్‌గైక్వాడ్, యశస్విజైస్వాల్, రాహుల్‌త్రిపాఠి, రింకూసింగ్, తిలక్‌వర్మ,జితేష్‌శర్మ, వాషింగ్టన్‌సుందర్, షాబాజ్ అహ్మద్; రవిబిష్ణోయ్, ఆవేశ్‌ఖాన్, అర్షదీప్‌సింగ్; ముకేష్‌కుమార్, శివంమావి, శివందూబే, ప్రభ్‌సిమ్రన్ సింగ్ లు జట్టుసభ్యులుగా ఎంపికయ్యారు.



## తొలిమ్యాచ్‌కు ఆసీస్ కెప్టెన్ దూరం?

**అహ్మదాబాద్:** గతప్రపంచకప్‌కు రన్నరప్‌లుగా నిలిచిన న్యూజిలాండ్‌కు ఈ ప్రపంచకప్ ఆరంభంలో షాక్ తగిలింది. అహ్మదాబాద్‌లో జరిగే వరల్డ్‌కప్ తొలిమ్యాచ్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఆడటంలేదని తేలింది. ఈ ఏడాదిజరిగిన ఐపిఎల్ తొలిమ్యాచ్‌లోనే బౌండరీవద్ద విలియమ్సన్ గాయపడిన సంగతి తెలిసిందే. ఈగాయం వల్ల ఇప్పటివరకూ విలియమ్సన్ పెద్దగా క్రికెట్ ఆడలేదు. మళ్లీగ్రౌండ్‌లోకి వచ్చిన ఆతడిని ప్రపంచకప్ కోసం ఎంపికచేసారు. గత వరల్డ్‌కప్‌లో ఫైనల్ వరకూవెళ్లిన కివీస్ ఇంగ్లండ్‌చేతిలో ఓటమి చెందింది. ఆమ్యాచ్ సూపర్ ఓవర్‌కూడా డ్రా కావడంతో ఎక్కువ బౌండరీలు కొట్టిన జట్టును విజేతగా ప్రకటించారు. ఈసారి కూడా ఈ రెండుజట్లమధ్యనే పోటీ ఆరంభం అవుతోంది. ఇలా ఒక టీమ్ పర్మనెంట్ కెప్టెన్ గతంలో వరల్డ్‌కప్‌లో తొలతిమ్యాచ్‌ను మిస్ అయినపుడు అదే కెప్టెన్ చివరికి ట్రోఫీ నెగ్గాని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతు న్నారు. 2015లో అప్పటి ఆసీస్‌కెప్టెన్ మైకేల్‌క్లార్క్ ఆ ఏడాది వరల్డ్ కప్‌తొలిమ్యాచ్ మిస్ అయ్యాడు. చివరకు ఆతని కెప్టెన్సీలో ఆసీస్ ఆ వరల్డ్‌కప్ ట్రోఫీ ఆడింది. ఇదే విషయం చెపుతున్న అభిమానులు ఈసారి ఆ సెంటిమెంట్ వర్కవుట్ అవుతుందని చెపుతున్నారు.

## ప్రపంచకప్ కామెంటేటర్లనుప్రకటించిన ఐసిసి



**దుబాయి:** భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు అంతర్జాతీయ క్రికెట్‌మండలి వ్యాఖ్యాతల పేర్లను ప్రకటించింది. 31 మంది సభ్యులతోకూడిన వ్యాఖ్యాతల వివరాలను శుక్రవారంప్రకటించింది. ఈప్యానెల్‌లోభారత్; ఆస్ట్రేలియా, పాకిస్థాన్, న్యూజిలాండ్ దేశాలకు చెందిన దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు. భారత్‌ఖుంచి ఆరుగురికి మాత్రమే ఈసారి ఛాన్స్ లభించింది. టీమిండియా దిగ్గజ క్రికెటర్లు రవిశాస్త్రి, సునీల్ గవాస్కర్‌లతోపాటు దినేశ్‌కార్తీక్, సంజయ్ మంజ్రేకర్, అంజుమ్ చోప్రా, హార్షాభోగ్లే ప్రపంచకప్ వ్యాఖ్యాతల జాబితాలో ఉన్నారు.

టీమిండియా మాజీ ఓపెనర్ బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్‌కు క్యామెంట్రీ ప్యానెల్ ఛాన్స్ రాలేదు. న్యూజిలాండ్‌నుంచి ఇయాన్ స్మిత్, సౌమన్ డౌల్, కేటీ మార్టిన్‌లకు ఛాన్స్‌వస్తే ఇంగ్లండ్‌నుంచి ఇయాన్‌మోర్గాన్, నాసర్ హుస్సేన్, మైఖేల్ ఆథర్టన్, మార్క్ నికొలస్; ఇయాన్ వర్డ్ ఉన్నారు. పాకిస్థాన్‌నుంచి రమీజ్‌రాజా వకార్‌యూనిస్ అథర్ ఆలీఖాన్, వెస్టిండీస్‌నుంచి ఇయాన్ బిషప్, శామ్యూల్‌బద్రి, దక్షిణాఫ్రికానుంచి షాన్ పోలాక్, కస్తూరినాయుడు, నటాలీ జెర్మనోస్; జింబాబ్వేనుంచి ఎంపులలో ఎంబాంగ్వా, శ్రీలంకనుంచి రెసల్ ఆర్నాల్డ్ కామెంట్రీ జాబితాలో చేరారు. వార్మప్ మ్యాచ్‌లనుంచే బాధ్యతలు స్వీకరించనున్నారు. ఐదునుంచి మెగా టోర్నీ షురూ అవుతుంటే తొలిమ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్‌లు తలపడుతున్నాయి.

## బంగ్లా క్రికెటర్లమధ్య రాజుకున్న చిచ్చు



**ఢాకా:** వన్డే వరల్డ్‌కప్ పుణ్యమా అని క్రికెటర్లమధ్యకూడా గొడవలు పెరిగిపోతున్నాయి. బంగ్లా జట్టులో ఇదే జరుగుతోంది. ఆ టీమ్ వెటరన్ బ్యాటర్ తమీమ్ ఇక్బాల్, కెప్టెన్ షకీబల్ హాసన్‌లమధ్య ఉప్పునిప్పుగా వ్యవహారం కొనసాగుతోంది. ఆసియాకప్‌కు కొన్నిరోజుల ముందే జట్టు కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పిన తమీమ్ క్రరికెట్‌నుంచి కూడారిటైర్మెంట్ తీసుకున్నాడు. తమీమ్ మళ్లీ యూటర్న్ తీసుకుని ఆసియాకప్ ఆడకపోయినా ప్రపంచకప్‌లో ఆడతాడని అంతా భావించారు. అయితే టోర్నీలో కేవలం నాలుగైదు మ్యాచ్‌లే ఆడతానని తమీమ్ ఆఫర్ ఇచ్చాడట. దీనితో షకీబల్ అసలు టీమ్‌లో తమీమ్ అక్కర్లేదని చెప్పాడట. ంఅంతేకాకుండా తమీమ్‌పై షాకింగ్ కామెంట్స్ చేసాడు.

బోర్డు అధికారులు తనను మిడిలార్డర్‌లో ఆడమన్నారని, కానీ తనకు అదిఇష్టంలేదన్నాడు. దీనిపై షకీబల్ హాసన్ మాట్లాడుతూ ఇది చిన్నపిల్లల గొడవలా ఉందని, బ్యాట్‌నాది కాబట్టి నేనే ఆడతానంటున్నాడు. రోహిత్ వంటి బ్యాటర్లుకూడా ఏడోస్థానంలో మొదలై ఓపెనర్‌కువచ్చాడని గుర్తుచేసాడు. జట్టుకోసం కాకుండా వ్యక్తిగత ప్రాప కంకోసం ఆలోచిస్తే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని షకీబల్ మండిపడ్డాడు.ఇలాంటి అన్‌ఫిట్‌ప్లేయర్‌ను తీసుకెళ్లలేనని షకీబల్‌అన్నాడుదీనితో ఇరువురి మధ్య టఫ్‌ఫైట్ నడుస్తోంది.

## 38గంటలు ఎకానమీ క్లాస్‌లో నరకం!

### ఇంగ్లండ్ క్రికెటర్ జానీ బెయిర్‌స్టో



**గువాహాటి:** ప్రపంచకప్‌కోసం ఇంగ్లండ్‌క్రికెట్‌జట్టు భారత్‌కు చేరింది. గువాహాటి వేదికగా టీమిండియాతో వార్మప్ మ్యాచ్‌లో తలపడుతోంది. జట్టుప్రయాణంపై మాత్రం జానీ బెయిర్‌స్టో తీవ్ర అసహనం వ్యక్తంచేసాడు. దాదాపు 38 గంటలపాటు ఎకానమీక్లాస్‌లోనేప్రయాణించినట్లు వెల్లడించాడు. తనను అయోమయానికి గురిచేసిందన్నాడు. అంతా గందరగోళంగా మారింది. విమానం లోకి ప్రవేశించాక దాదాపు 38గంటలకు పైగా ప్రయాణం సాగిందని బెయిర్‌స్టో ఇన్‌స్టాస్టోరీపోస్టుచేసాడు. ఇమేజ్‌లో కెప్టెన్ జోస్ బడట్లర్, వోక్స్‌లుకూడా కనిపించారు. వారిద్దరితోపాటు ఇతరప్రయాణీకులు కూడా ఉన్నారు. తాజాగా గువాహాటికి భారత్, ఇంగ్లండ్ ఆటగాళ్లు చేరుకున్నారు. శనివారం రెండుదేశాలమధ్య వార్మప్ మ్యాచ్ జరుగుతుంది. ఇంగ్లండ్ ఆటగాళ్లు మొయిన్ ఆలీ, ఆదిల్‌రషీద్, జోరూట్., బెన్‌స్టోక్స్‌తోపాటు సహాయక కోచింగ్ సిబ్బంది జట్టుకోసం కేటాయించిన బస్సులో హోటల్‌కుచేరారు. ఇంగ్లండ్ జట్టులో జోస్ బట్లర్, మొయిన్ ఆలీ, గ్యాస్ ఆట్కిన్‌సన్, జానీ బెయిర్‌స్టో, హ్యారీబ్రూక్, సామ్‌కరన్, లియామ్ లివింగ్‌స్టోన్, డేవిడ్ మలన్, ఆదిల్‌రషీద్, జోరూట్, బెన్‌స్టోక్స్, రీస్‌టోప్లే, డేవిడ్‌విల్లే, మార్క్‌వుడ్, క్రిస్ వోక్స్‌లున్నారు.

## గూగుల్, మెటా, ఎక్స్‌కు భారత్ షాక్!

**వాషింగ్టన్, సెప్టెంబరు 29:** మెటా, ఎక్స్, గూగుల్ సంస్థలకు భారత్ భారీ షాక్ ఇవ్వనుంది. త్వరలో ఆయా సంస్థల నుంచి 18శాతం ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ వసూలు చేయనున్నట్లు తెలుస్తోంది. పలు నివేదికల ప్రకారం, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ టాక్స్ అండ్ కస్టమ్ విభాగం ఐజిఎస్టీ నుంచి ఒఐడిఎఆర్ సంస్థలకు ఇకపై మినహాయింపు ఇవ్వబోదని తెలుస్తోంది. అక్టోబర్ నుంచి భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విదేశీ అడ్వర్టైజింగ్, క్లౌడ్ సర్వీస్, మ్యూజిక్, సబ్‌స్క్రిప్షన్ సర్వీసులు, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ సేవలందిస్తున్న ఆయా కంపెనీల నుంచి ఐజిఎస్‌టిని వసూలు చేసేందుకు కేంద్రం సిద్ధమైందంటూ ఈ అంశంలో ప్రమేయం ఉన్న ఓ సీనియర్ ప్రభుత్వ అధికారి తెలిపారు. ప్రస్తుతం ఒఐడిఎఆర్ సంస్థలు ఎలాంటి టాక్స్ చెల్లించే పనిలేదు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆయా సంస్థలకు పన్ను




నుంచి మినహాయింపులు ఇస్తున్నాయి. కేవలం బిజినెస్ టూబిజినెస్ సర్వీసులు అందించే కంపెనీలు మాత్రమే టాక్స్‌లు చెల్లిస్తున్నాయి. తాజాగా పన్నుల విభాగం తీసుకున్న నిర్ణయంతో ఒఐడిఎఆర్ సంస్థ లైన మెటా, ఎక్స్, గూగుల్ వంటి సంస్థలమీద పన్నుభారం పడనుంది. ఒడిఐఆర్‌ని ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ డేటాబేస్ యాక్సెస్ అండ్ రీట్రీవల్ సర్వీసెస్ అని పిలుస్తారు. ఈ విభాగంలో సేవలందించే సంస్థలు వ్యక్తులు లేదంటే కస్టమర్లతో ఎలాంటి భౌతిక సంబంధంఉండదు. ఆన్‌లైన్ ద్వారా వినియోగదారుల అవసరాల్ని తీర్చుతాయి. గూగుల్, మెటా, ఎక్స్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కస్టమర్ల అవసరాల్ని తీర్చే కంపెనీలు ఈ ఒఐడిఐఆర్ విభాగం కిందకే వస్తాయి.

## జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ పతనం

**ముంబై, సెప్టెంబరు 29:** దేశంలో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పేరుగాంచింది. అయితే జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ డీమెర్జర్ అనంతరం కంపెనీ స్టాక్ విలువ దాదాపు 11శాతం పడిపోయింది. జులై 20నుంచి చూస్తే దాదాపు లక్షా 90వేల కోట్ల మార్కెట్ విలువ ఆవిరైంది. జెఎఫ్‌ఎస్ డీమెర్జర్ తర్వాత పరిస్థితిని గమనిస్తూ వచ్చిన బ్రోకరేజ్ సంస్థలు, రిలయన్స్ ప్ల సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు అన్నీ బై రేటింగ్ ఇస్తున్నాయి. కొన్నైతే ఏకంగా టార్గెట్ ప్రైస్ 3వేల వరకు చెబుతుండడం విశేషం. వీటికి తోడు క్యూఐఎ, కెకెఆర్ వంటి స్ట్రాటజిక్ ఇన్వెస్టర్స్ కూడా రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌లో వాటా దక్కించుకున్నారు. ఎడిఐఎ 600 మిలియన్ డాలర్లను రిటైల్ బిజినెస్‌లో ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే రిలయన్స్‌పై బై రేటింగ్‌కు తాము కట్టుబడి ఉన్నట్లు నోమురా ఇండియా పేర్కొంది. 2024లో తన రెఫైనరీ బిజినెస్ ద్వారా కంపెనీకి మంచి మార్జిన్ లభిస్తున్నట్లు తెలిపింది. రిఫైనరీ మార్జిన్స్‌లో పెరుగుతున్న ప్రతి డాలర్‌కు ఎబిటా 2 శాతం, ఇపిఎస్ 5శాతం ఉండనున్నట్లు పేర్కొంది. భారీగా వృద్ధి అవకాశాలు ఉన్న కొత్త రంగాల్లోకి రిలయన్స్ అడుగుపెడుతుండడం కలిసిరానున్నట్లు ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. తద్వారా దాదాపు 15 స్థిరమైన వృద్ధితో రాబడిని పెంచుకోనున్నట్లు వెల్లడించింది. బ్రాడ్‌బ్యాండ్ బిజినెస్‌లో పెరుగుతున్న చందాదారులతో పాటు గ్యాస్‌ఉత్పత్తి కూడా వృద్ధి చెందుతున్నట్లు తన నోట్‌లోపేర్కొంది. తద్వారా మార్జిన్‌లు మరింత మెరుగుపడతాయని భావిస్తోంది. మరిన్ని కొత్త స్టోర్లను జోడించడంతో కన్స్యూమర్ రిటైల్ బిజినెస్ కూడా బాగా వృద్ధి చెందుతున్నట్లు మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది.




## మాస్టర్ కాంపోనెంట్స్ లిస్టింగ్ అంతంతే!


**ముంబై, సెప్టెంబరు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లో శుక్రవారం మాస్టర్ కాంపోనెంట్స్ కంపెనీ ఎంట్రీ ఇచ్చింది. అయితే షేర్ల లిస్టింగ్ చాలా మందకొడిగా జరిగింది. ఐపిఒ ధర అయిన రూ.140 కంటే స్వల్పంగా 0.28శాతం అధిక ధరకు మార్కెట్లోకి అడుగుపెట్టాయి. దీంతో మంచి లాభాలను ఆశించిన ఇన్వెస్టర్లు నిరాశకు గురయ్యారు. ఐపిఒ కోసం ఒక్కో లాట్‌లో 1000 షేర్ల చొప్పున కంపెనీ విక్రయించింది. మాస్టర్ కాంపోనెంట్స్ తన ఐపిఒ ద్వారా రూ.15.43 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించింది. ఈ ఐపిఒలో మొత్తంగా 7లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. దీనిద్వారా రూ.9.80 కోట్లను సమీకరించింది. అలాగే ఆఫర్ ఫర్ సేల్ రూపంలో 4.02 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించి రూ.563 కోట్లను సేకరించింది. ఐపిఒ ద్వారా వచ్చిన సొమ్మును కార్పొరేట్ లక్ష్యాలు, వర్కింగ్ కేపిటల్ అవసరాల కోసం వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ ప్రధానంగా మౌల్డింగ్ వ్యాపా రంలో ఉంది. ఎలక్ట్రికల్, ఇండస్ట్రియల్, మెడికల్, ఆటోమోటివ్ రంగాలఉత్పత్తులకు అవసరమైన కాంపొనెంట్స్ తయా రీ వ్యాపారంలో కంపెనీ ఉంది. ఈ రంగంలో ఇప్పటికే గట్టి పోటీ ఉన్నందున కొన్ని బ్రోకరేజీలు ఈ ఐపిఒను కొనుగోలు చేయ కుండా ఉంటే మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశాయి. అందువల్ల గ్రేమార్కెట్లో కంపెనీ షేర్లకు ఎలాంటి ప్రీమియం కూడా పలకలేదు.




## భారత్ అత్యంత విలువైన బ్రాండ్‌గా టిసిఎస్

# వాణిజ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** భారత్‌లో అత్యంత విలువైన బ్రాండ్‌గా ఐటి దిగ్గజ సంస్థ 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్' తన స్థానాన్ని ఈ యేడాదీ నిలబెట్టుకుంది. కంపెనీ బ్రాండ్ విలువ 43 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు మార్కెటింగ్ డేటా, అనలిటిక్స్ సంస్థ తన నివేదికలో పేర్కొంది. బిజినెస్ టెక్నాలజీ కేటగిరీలో కఠినమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, టిసిఎస్ ఈ ఘనత సాధించినట్లు తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న డిజిటల్ పరివర్తనను టిసిఎస్ విజయవంతంగా సొమ్ము చేసుకుంటోందని విశ్లేషించింది. ఈ యేడాది అగ్రగామి 75 విలువైన భారతీయ బ్రాండ్‌ల విలువ 4 శాతం తగ్గి 379 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు మార్కెటింగ్ డేటా, అనలిటిక్స్ సంస్థ కంటార్ తన నివేదికలో పేర్కొంది. కంపెనీ విక్రయాల్లో విదేశీ అమ్మకాల వాటా గణనీయంగా ఉన్న కారణంగా టిసిఎస్, ఇన్ఫోసిస్ వంటి బ్రాండ్ల విలువ తగ్గిందని తెలిపింది. అంతర్జాతీయ విపణుల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సర్వీసెస్ ప్లాట్‌పామ్స్, బిజినెస్ టెక్నాలజీ రంగంలోని కంపెనీల బ్రాండ్ల విలువ పడిపోయినట్లు వెల్లడించింది. అంతర్జాతీయ ఒత్తిళ్లు, మందగమన భయాలు, భౌగోళిక రాజకీయాల అనిశ్చితులు ప్రభావం చూపినట్లు వివరించింది. ఈ యేడాది టిసిఎస్ బ్రాండ్ విలువలో 6శాతం, ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువలో 17శాతం క్షీణత నమోదైనట్లు తెలిపింది. బ్రాండ్‌లవిలువ విషయంలో భారత్ బలంగా ఉందని కూడా నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్త బ్రాండ్ల విలువలో 20శాతం క్షీణత కనిపించగా, భారత్‌లో అది నాలుగుశాతంగానే నమోదైనట్లు పేర్కొంది. కరోనా తర్వాత వచ్చిన రికవరీ ప్రభావం తగ్గినప్పటికీ, దేశీయ వినియోగం వల్ల భారత్ ఈ విషయంలో బలంగా ఉందని వివరించింది. ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో బ్రాండ్ విలువ 23శాతం పడిపోగా, భారత్‌లో మాత్రం ఇది 14శాతానికే పరిమితమైందని తెలిపింది. దేశ జిడిపి యేటా ఏడు శాతం సిఎజిఆర్ చొప్పున వృద్ధి చెందినట్లు గుర్తు చేసింది. అదే బ్రాండ్‌ల విలువ మాత్రం 19శాతం పెరిగినట్లు తెలిపింది. రాబోయే యేళ్లలో మరింత వేగవంతమైన వృద్ధి నమోదవుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. కేటగిరీల వారీగా చూస్తే టెక్నాలజీ తర్వాత వాహన రంగ బ్రాండ్ల విలువలో అత్యధికంగా 19శాతం వృద్ధి నమోదైనట్లు పేర్కొంది. టిసిఎస్ బ్రాండ్ విలువం 59శాతం పెరిగి 1.90బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు తెలిపింది. తర్వాత మహీంద్రా విలువ 19శాతం పెరిగి 2.01 బిలియన్ డాలర్లకు చేరినట్లు వెల్లడించింది. మొత్తం భారతీయ బ్రాండ్‌ల విలువకు ఆర్థిక సేవలు, టెలికం విభాగాలు కూడా గణనీయ వాటాను సమకూర్చాయని తెలిపింది.




## డ్రైవర్ ఖాతాలో రూ.9వేల కోట్లు..బ్యాంకు సిఇఒ రాజీనామా

**తిరువనంతపురం, సెప్టెంబరు 29:** ఒక పెద్ద పొరపాటు ఏకంగా సంస్థ అధినేత రాజీనామాకు దారి తీసింది. చెన్నైకి చెందిన ఓ క్యాబ్ డ్రైవర్ ఖాతాలో పొరపాటున రూ.9వేల కోట్లు జమ అయ్యాయి. తమిళనాడు మర్కంటైల్ బ్యాంకులో ఈ ఘటన జరిగింది. చెన్నైకి చెందిన క్యాబ్ డ్రైవర్ రాజ్ కుమార్‌కు తమిళనాడు మర్కంటైల్ బ్యాంకులో ఖాతా ఉంది. పొరపాటున అతడి ఖాతాలో వారంక్రితం రూ.9వేల కోట్లు జమ అయ్యాయి. అది చూసి రాజ్‌కుమార్ ఆశ్చర్యపోయాడు. దాని నిజం అని నమ్మకుండా, స్కామ్ అని అనుమానించాడు. ఇది నిజమా లేక నకిలీయా? అని తెలుసుకుందామని చెప్పి, తన స్నేహితుడికి రూ.21వేలు బదిలీ చేశాడు. సాఫీగానే బదిలీఅయ్యాయి. అరగంట తర్వాత జరిగిన పొరపాటును బ్యాంకు గుర్తించింది. రాజ్‌కుమార్ ఖాతా నుంచి జమ అయిన మొత్తాన్ని వెనక్కి తీసేసుకుంది. ఇప్పుడు తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు ఎండి, సిఇఒ ఎస్ కృష్ణన్ తన పదవికి రాజీనామా చేశారు. తన పదవీకాలం ఇంకా రెండొంతులు మిగిలి ఉన్నప్పటికీ వ్యక్తిగత కారణాల వల్లే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 320.90 పాయింట్లు పెరిగి 65,828.41 వద్ద నిలిచింది. నిఫ్టీ 114.75 పాయింట్లు పెరిగి 19,638.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.04 వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, టాటా మోటార్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్, టెక్ మహీంద్రా, టిసిఎస్, ఇన్ఫోసిస్, టైటాన్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## ఎయిర్‌టెల్‌కు ట్రాయ్ రూ.2.81 కోట్ల పెనాల్టీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** ప్రముఖ టెలికం సంస్థ భారతీ ఎయిర్‌టెల్‌కు టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ రూ.2.81 కోట్ల జరిమానా విధించింది. అనధికారిక వాణిజ్య కాల్స్‌ను నిరోధించడంలో విఫలమైనందుకు పెనాల్టీ విధించింది. టెలికం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్రిఫరెన్స్ రెగ్యులేషన్స్, 2018 నిబంధనలు ఉల్లంఘించినందుకు 2021 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి గానూ ట్రాయ్ ఈ జరిమానా విధించినట్లు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఎయిర్‌టెల్ పేర్కొంది. అయితే ట్రాయ్ ఆదేశాలను సమీక్షిస్తున్నామని, ఈ విషయంలో తదుపరి ఏం నిర్ణయం తీసుకోవాలన్నది పరిశీలిస్తున్నామని ఎయిర్‌టెల్ పేర్కొంది. మరోవైపు చందాదారులను ఇబ్బంది పెడుతున్న ప్రచార సందేశాలు, కాల్స్‌ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని గతంలో టెలికం సంస్థలకు ట్రాయ్ ఆదేశాలు జారీచేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No.38,39 Industrial Estate, Ramanjaneyapuram, Kadapa,YSR Dist.516004. Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 64846/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.